

Join us for special evening filled with
Celebration and Music.
On the auspicious occasion of
UGADI
We invite you to the
BROCHURE
Launch of
SHREYAS
ONE
CITY
KHAMMAM
A Prestigious Venture
Marketed By
SHREYAS FUTURE CITY DEVELOPERS
A Division of Shreyas Group
Venue: Shreyas One City,
Vandanam Road, Khammam
ఈ ఉగాది...
మీ కలల ఇంటికి – మీ కుటుంబ భవిష్యత్తుకు
మీ జీవితంలో కొత్త కథకు...
స్వాగతం.
శ్రేయాస్ వన్ సిటీ
Where your story begins...
మన
ఖమ్మం
వందనం రోడ్
ఉగాది శుభాకాంక్షలు
శ్రేయాస్ వన్ సిటీ బ్రోచర్ ఆవిష్కరణ
మార్చి 19, 2026 సాయంత్రం 5:32 PM
Brochure launch by
MEENAKSHI CHAUDHARY
శ్రేయాస్
ఉగాది
పురస్కారాలు
2026
నేడే
Sunitha
Live Concert
వందనం రోడ్, కొత్త కలెక్టరేట్ దగ్గర శ్రేయాస్ వన్ సిటీ లో ఇప్పుడు నిర్మాణానికి సిద్ధంగా... ఓపెన్ ప్లాట్స్
25 ACRES of DTCP & RERA Approved Layout
300+ PREMIUM Open Plots
From 183 SQ. YDS. Onwards
60 ft. 40 ft. & 30 ft. WIDE Internal CC Roads
CENTRAL CLUBHOUSE with Lifestyle Amenities
Butterfly Junction 1 min Drive
Interstate Connectivity Hub 5 mins Drive
New Collectorate Office 2 min Drive
Nagpur - Amaravati Expressway Corridor Access
Proposed Hyderabad -Chennai High-Speed Rail via Khammam
Proposed Warangal Airport 30-40 Minutes (Expressway)
Education & Healthcare Hub:
20+ Educational Institutes, 100+ Clinics & Hospitals within 1-5 km Radius
TG RERA
DTCP
M/S VISWA HOUSING ESTATES
TLP NO-004809/GP/00017/SWDL/2025 |
M/S VISWA HOUSING ESTATES
RERA NO: REA00800097570 Approved
Corporate Office Address: Plot No. 26, Mamatha Medical College Main Road, Beside Nayara Petrol Pump, Alipuram Crossroad, Khammam, Telangana -500071
8466 012345, 7508 222555
www.shreyasonecity.com Info@shreyasonecity.com theshreyasonecity shreyasonecity
SCAN TO CONNECT
STRATEGIC PARTNER
RAMA REAL ESTATES
MARKETING BY
SHREYAS FUTURE CITY DEVELOPERS
DEVELOPED BY
AADHAR BUILDERS & INFRASTRUCTURE LLP

## విద్యా సామర్థ్యాలతోనే భవిష్యత్తుకి దిక్సూచి ..

## జడ్పీసీఈఓ దీక్షా రైనా..

కొణిజర్ల మార్చి 18ప్రభాత వార్త :

విద్యార్థుల్లో ఉన్నత విద్యాసామర్థ్యాలను పెంపొందించడం ద్వారానే ఉత్తమ భవిష్యత్తుకు దిక్సూచిగా నిలుస్తుందని జిల్లా పరిషత్తు సీఈఓ దీక్షారైనా అన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్ ప్రోగ్రాం లో భాగంగా బుధవారం కొనిజర్ల మండల పరిధిలోని సింగరాయపాలెం,గుబ్బగుర్తి ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో చదువుతున్న విద్యార్థును చదవడం, రాయడం వంటి సామర్థ్యాలను బోర్డు మీద రాసి చదివించి తెలుసుకొన్నారు., అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు సమాధానం చెప్పడంతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించి,



పాఠశాలలో విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం, జరుగుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉన్నత విద్య బోధనలు అందించి, భాషా పరిజ్ఞానం మెరుగుపడేలా ప్రతి విద్యార్థికి చదవడం రాయడంలో పూర్తి సామర్థ్యాలు అలవర్చుకునేలా నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదని. అలా జరిగినప్పుడే వారి ఉన్నత భవిష్యత్తుకు దిక్సూచిగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల ఎంపీడీఓ ఉపేంద్రయ్య, ఎంఈఓ అబ్రహం, ఆయా గ్రామాల సర్పంచులు,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు ఉన్నారు.

## మొక్కలు నాటాలని ఎంపిడిఓ, సర్పంచ్‌లకు వినతి

తల్లాడ, మార్చి 18, ప్రభాతవార్త



తల్లాడ ముస్లింల ఖబర్‌స్థాన్‌లో మొక్కలు నాటాలని ఎంపిడిఓ శ్రీధర్‌రాజు, సర్పంచ్ పెరిక నాగేశ్వరరావులకు తల్లాడ వాసి షేక్ మెహరాజ్ వినతిపత్రం అందజేశారు. బుధవారం సర్పంచ్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆయన వినతిని అందజేశారు. కల్లూరు రోడ్డులోని ప్రధాన రహదారి పక్కన నూతనంగా ముస్లింల ఖబర్‌స్థాన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ ప్రాంతంలో మొక్కలు నాటాలని విన్నవించారు. స్పందించిన అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి మొక్కలు నాటే విధంగా తన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామసభలో తల్లాడ ఈఓ కృష్ణారావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

## కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో ఉగాది ఉత్సవాలు

### ప్రారంభం రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి దంపతుల పూజలు

కామేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయంలో ఉగాది పండు గను పురస్కరించుకొని మూడు రోజుల పాటు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఉగాది జాతర మహోత్సవములు బుధవారం ప్రారంభమయ్యాయి.తొలి రోజు మంగళ తోరణములు, విగ్నేశ్వర పూజ, కుంకుమ పూజ కార్యనిర్వహణ అధికారి కొండ కింది వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలోనిర్వహి ంచారు. లింగాల మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి దంప తులు పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులు, గ్రామస్తులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇట్ట శ్రీనివాసరావు, పంచాయతీ కార్యద ర్శి భూక్య రమేష్, పూజారి బాచి మంచి పుల్లయ్య శర్మ, జూనియర్ అసిస్టెంట్ బి.వరప్రసాద్, సిబ్బంది,గ్రామ పెద్దలు ఎడ్లప ల్లి శేషగిరిరావు, తోటకూరి శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వర్లు,రాయల కోటయ్య,బొందల వెంకట్, ఎరుకల సురేష్, జక్క రవీందర్ తదితరులు పాల్గొన్నారు.






## అక్రమంగా మట్టిని తరలిస్తున్న నాలుగు ట్రిప్పర్లు స్వాధీనం

కారేపల్లి మార్చి 17 ప్రభాతవార్త



సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామ సమీపంలో గుట్ట కిందగుంపు శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న నాలుగు టిప్పర్ లారీలను బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా మైనింగ్ ఏడీ సాయినాథ్ తెలిపారు. గోడౌన్ నిర్మాణం కోసం సంబంధిత కాంట్రాక్టర్ గుట్టపై భూమిని చదును చేస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా టిప్పర్ల ద్వారా మట్టి విక్రయాలు కొనసాగిస్తున్నారు.గత కొన్ని రోజులుగా గుట్టకిందగుంపు గ్రామ శివారులోని గుట్ట ప్రాంతంలో జేసీబీలతో తవ్వకాలు చేస్తూ అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో మైనింగ్ శాఖ దాడులు చేసినట్లు చెప్పారు. టిప్పర్లు భారీగా తిరగడంతో గుట్ట కింద గ్రామ పరిసరాలు దుమ్ము ధూళితో నిండుకొని ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపెడుతుంది. స్వాధీనం చేసుకున్న టిప్పర్లను కారేపల్లి పోలీస్ స్టేషన్కు తరలించి సంబంధిత వ్యక్తులపై విచారణ చేపట్టారు.

## గ్రామీణ వైద్యుడు దుర్మరణం

టేకులపల్లి మార్చి 18 ప్రభాతవార్త :

టేకులపల్లి మండలం లో గ్రామీణ వైద్యుడు డాక్టర్ పెంటయ్య నెక్కొండలో ట్రైన్ నుండి జారిపడి దుర్మరణం చెందిన ఘటన చోటుచేసుకుంది పెంటయ్య భార్య ఇటీవల మృతి చెందారు వారిద్దరు కుమార్తెలు ఎంబిబిఎస్ చేస్తున్నారు ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## రేషన్ బియ్యం తరలిస్తున్న వారిపై కేసు నమోదు

ఖమ్మం రూరల్,ప్రభాతవార్త :

రేషన్ కార్డుదారుల నుండి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి విక్రయిస్తున్న వారిపై పౌరసరఫరాల శాఖ ఖమ్మం రూరల్ డిప్యూటీ తాసిల్దార్ టి విజయబాబు ఉక్కు పాదం మోపుతున్నారు . కొద్ది రోజుల్లోనే పలు గ్రామాలలో అక్రమార్కులను గుర్తించే పనిలో గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. ఇదే క్రమంలో బుధవారం ఖమ్మం రూరల్ మండలంలోని పొన్నెకల్లు గ్రామంలో పసల లింగరాజు కార్డుదారుల నుండి 22 క్వింటాల్ బియ్యం కొనుగోలు చేసి తన ఇంట్లో నిల్వ చేసాడు. లింగరాజు ఇంట్లో రేషన్ బియ్యం ఉన్న విషయాన్ని తెలుసుకున్న డిటి విజయబాబు బుధవారం తన సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నారు. అతనిపై 6 ఏ కేసు నమోదు చేశారు.



# పట్టణ ప్రాంత పాఠశాలలకు దీటుగా విద్య.

### న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో మొదటి వార్షికోత్సవ వేడుకలు

### న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ చైర్మన్ డాక్టర్ పోతినేని భూమేశ్వర్ రావు.

ఏన్కూరు,మార్చి 18, ప్రభాతవార్త :

పట్టణ ప్రాంత పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నామని..అందుకు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ చైర్మన్ డాక్టర్ పోతినేని భూమేశ్వర్ రావు అన్నారు. మండల కేంద్రమైన ఏనుకూరులోని న్యూలిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం పా ఠశాలలో మొదటి వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ఆవరణలో అత్యంత అం గరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్తలు చావా ప్రభాకర్ రావు..ఆవుల నరసయ్య హాజరయ్యారు.న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ చైర్మన్ డాక్టర్ పోతినేని భూమేశ్వర్ రావు..పాఠశాల కరస్పాండెంట్ వడ్లమూ డి వెంకట సాయి..గోపిక..పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సింధు..ఇన్స్టిట్యూట్ చై ర్మన్ పొన్నం హరి కృష్ణ..సంధ్యా మాధురి ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వ హించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా చావా ప్రభాకర్ రావు మాట్లాడుతూ..విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానా నికే పరిమితం కాకుండా..సమాజంపై అవగాహన కలిగి



ఉండాలని..అప్పుడే వారు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని వారు పేర్కొన్నారు.అదే విధం గా ఆవుల నరసయ్య మాట్లాడుతూ..మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే..నైతిక విలువలతో కూడిన విద్యా బో ధన చేయడం అభినందనీయమన్నారు.పొన్నం హరికృష్ణ మాట్లాడుతూ..వి ద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి వార్షికోత్సవ వేడు కలు ఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారు.న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ చైర్మన్ డాక్టర్ పోతినేని భూమేశ్వర్ రావు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందించడ మే తమ లక్ష్యమని..క్రమశిక్షణతో కూడిన విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఆయన ఆకాంక్షించారు.విద్యార్థులకు బేసిక్ లెవెల్ నుండి నాణ్యమైన



విద్యను అందిస్తూనే..కరాటే..డ్యాన్స్ వంటి అదనపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని..ప్రతి విద్యార్థి ఫీడ్‌బ్యాక్ తీసు కుంటూ పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన తెలి పారు.అనంతరం ఈ వేడుకలలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కా ర్యక్రమాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ వేడుకల్లో పాఠశాల యాజమాన్యం..ఉపాధ్యాయులు..విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పా

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త



గురువారం 19, మార్చి 2026 16 పేజీలు





# ప్రభుత్వానికి హైకోర్టులో దెబ్బ

వెలుగుమట్ల భూములు పై స్టే విధించిన హైకోర్టు..

ఈనెల 30న తుది తీర్పు వెల్లడించనున్న కోర్టు

ఆనందం వ్యక్తం చేస్తున్న భూ బాధితులు

4వ పేజీలో...

# కొత్త యుగానికి నాంది..ఉగాది

## తెలుగు సంస్కృతికి ప్రతీకగా ఉగాది పండుగ

**ప్రభాతవార్త కల్చరల్, ఖమ్మం**

తెలుగువారి నూతన సంవత్సరానికి నాంది పలికే ఉగాది పండుగకు విశిష్టమైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యం ఉంది. యుగాది" అంటే యుగానికి ఆది అనే అర్థం. పురాణాల ప్రకారం సృష్టికర్త బ్రహ్మదేవుడు ఈ విశ్వ సృష్టిని ప్రారంభించిన రోజు చైత్ర శుద్ధ పాడ్యమి. అందుకే ఈ రోజును ఉగాదిగా జరుపుకుంటారు. ఈ పండుగ కొత్త ఆశలకు, కొత్త సంకల్పాలకు ఆరంభంగా భావించబడుతుంది. తెలుగు సంప్రదాయం, ప్రకృతి సౌందర్యం, ఆధ్యాత్మిక భావన కలిసిన ప్రత్యేక దినం ఉగాది.

**ఉగాది విశిష్టత - ఆరు ముఖ్య కోణాలు సృష్టికి ఆరంభ దినం**

పురాణాల ప్రకారం చైత్ర శుద్ధ పాడ్యమినాడు బ్రహ్మదేవుడు కాలగణన ప్రారంభించి గ్రహాలు, నక్షత్రాలు, ఋతువులు మరియు జీవరాశులను సృష్టించాడని విశ్వాసం ఉంది. అందుకే ఉగాదిని కొత్త యుగానికి ప్రారంభంగా భావిస్తారు.

**జీవన తాత్పర్యం - ఉగాది పచ్చడి**

ఉగాది పచ్చడిలో ఉండే షడ్రుచులు మన జీవితంలోని భావోద్వేగాలను సూచిస్తాయి.బెల్లం - సంతోషం, చింతపండు - అనుభవం, ఉప్పు - ఉత్సాహం, మామిడి - కొత్త సవాళ్లు, వేపపువ్వు - కష్టాలు, మిరప/మిరియాలు - ఆవేశం. జీవితం సుఖదుఃఖాల కలయిక అని ఈ పచ్చడి మనకు గుర్తు చేస్తుంది.

**పంచాంగ శ్రవణం**

కొత్త సంవత్సరంలో వర్షాలు, పంటలు, లాభనష్టాలు ఎలా ఉంటాయో తెలుసుకోవడానికి పండితులు చెప్పే పంచాంగ శ్రవణాన్ని ప్రజలు ఆసక్తిగా వింటారు. ఇది రాబోయే కాలానికి మార్గదర్శకంగా భావిస్తారు.

**సాహిత్య సౌరభం**

ఉగాది సందర్భంగా కవి సమ్మేళనాలు నిర్వహించడం తెలుగు సంప్రదాయం. వసంత ఋతువు అందాలను, ప్రకృతి చిగురుటాకుల సోయగాన్ని కవులు కవిత్వంగా ఆవిష్కరిస్తారు.

**వసంత ఋతువు అందాలు**

ఈ కాలంలో చెట్లు పాత ఆకులను వదిలి కొత్త చిగుళ్లతో కళకళలాడుతాయి. కోయిల గానాలు, మామిడి ముక్కల పరిమళం ప్రకృతిని పండుగ వాతావరణంతో నింపుతాయి.



4వ పేజీలో...



4వ పేజీలో...

# 196 కోట్లతో..

## ఖమ్మం కార్పొరేషన్ బడ్జెట్

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్, సాధారణ కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ప్రభాతవార్తప్రతినిధి, ఖమ్మం :**

రూ కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్, సాధారణ కౌన్సిల్ సమావేశాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుత హైదరాబాద్ తర్వాత అత్యంత ముఖ్యమైన కార్పొరేషన్ ఖమ్మం మాత్రమేనని అన్నారు. 196 కోట్లతో 202627 ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని, ఈ నిధులతో నగరవాసులకు మెరుగైన సేవలు అందాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

కార్పొరేషన్‌లో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో మంచి సంస్కరణలు తీసుకొని వచ్చి చాలా సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించి నందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. కార్పోరేషన్ ప్రతి రోజు పని ఉంటుందని, చెత్త సేకరణ, డ్రైయిన్ క్లీన్ చేయడం, స్ట్రీట్ లైట్ నిర్వహణ, నీటి సరఫరా వంటి పనులు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుందని అన్నారు.నగరం పరిధిలో ఉన్న స్ట్రీట్ లైట్ మానిటరింగ్ కోసం సెంటర్ సిస్టం ఏర్పాటు చేశామని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో మంజూరు చేసిన

**మహిళా తహశీల్దార్ అవినీతితో ఈయనకు సంబంధమేంటి**

**పట్టాదారుతో కాకుండా ఇతరులతో రాజీ ఎలా కుదురుతుంది**

**చట్టబద్ధత లేని పనికిమాలిన కాంప్రమైజ్**

**అక్రమ లావాదేవీలకు ఈ అధికారి కొమ్ముకాయడం విడ్డూరం**

**బుర్రలేని రెవెన్యూతో గిరిజనేతర రైతు అవస్థలు**

**వీళ్ళందరినీ ప్రాసిక్యూట్ చేయించేందుకు రంగం సిద్ధం**



4వ పేజీలో...

# సుప్రీం తీర్పుకి విరుద్ధంగా "ముల్కలపల్లి ఒప్పందం" !?

## దమ్మపేట దుర్మార్గానికి ఇక్కడ పాపప్రక్షాళణ

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

దమ్మపేట రెవెన్యూలోని విశృంఖల అవినీతి ఆందోళనకర స్థాయికి చేరినట్లు రోజురోజుకీ బయటపడుతున్న సంఘటనలు చెబుతున్నాయి. నేటి కాలమాన పరిస్థితుల్లో అక్రమాలనేవీ.,లంచాలనేవీ.,ప్రతీ రంగంలో సర్వసాధారణమైన విషయం కాదనలేనిది. ఐతే దానికీ ఓ హద్దుపద్దు ఉంటుంది కదా. ఈమండల తహశీల్దార్ కార్యాలయంలో ఆ నియమ

## 196 కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ బడ్జెట్

### మొదటి పేజీ తరువాయి..

ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం కాని పక్షంలో సంబంధిత లబ్ధిదారుల నుంచి లెటర్ తీసుకొని అర్హులైన ఇతర లబ్ధిదారులకు కేటాయింపులు జరిగేలా ఏఈ హౌసింగ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన పురోగతి ఆధారంగా ఎప్పటికప్పుడు బిల్లులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ మొదటి వారం నాటికి ఖమ్మం జిల్లా పరిధిలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తి అవుతాయని కలెక్టర్ తెలిపారు. 43వ డివిజన్ పరిధిలో చేపట్టిన విధంగా కార్పొరేషన్ వ్యాప్తంగా ఆస్తుల విలువలు మరొక్కసారి పరిశీలించి ఆస్తి పన్ను సవరించాలని కలెక్టర్ సూచించారు. నగరంలో ఉన్న భవనాలు, ఇతర నిర్మాణాలను మరొక్కసారి పునః పరిశీలించి వసూలు చేయాల్సి న ఆస్తి పన్ను సవరించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సొంత ఆదాయాలను పెంచుకోవడంపై దృష్టి సారించాలని అన్నారు. నగరంలో డార్క్ ఏరియా గమనించి ఎక్కడ చీకట్లు ఉండకుండా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధి దీపాల మరమ్మత్తు పనులు ఎప్పటికప్పుడు వెంటనే జరిగేలా చూడాలని అన్నారు. విలీన ప్రాంతంలో అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన చర్యలు చేపట్టవచ్చని అన్నారు. నీటి కనెక్షన్ ఇతర పనుల కోసం రోడ్ల తవ్వకాలు చేపట్టినప్పుడు వాటి మరమ్మత్తుకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ అభివృద్ధి పనుల కోసం రోడ్ల తవ్వకాలు చేపట్టినప్పుడు మళ్లీ పూర్వపు స్థితికి రోడ్డును తీసుకువచ్చే బాధ్యత తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా ఉన్న గుంతలను పూడ్చి వేసినందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. బైపాస్ రోడ్డు వద్ద ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చర్యలు పూర్తి చేశామని అన్నారు. నగరంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ అధికంగా జరుగుతుందని, దీని వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున సాంకేతికత ఆధారంగా వీటిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని, రాంగ్ సైడ్ డ్రైవింగ్ ను గుర్తించి జరిమానాలు వెంటనే విధించేలా చూడాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అమృత్ పథకం ద్వారా త్రాగునీటి సరఫరా పనులు, ఎస్.టి.పి. నిర్మాణం , ఖమ్మం ఖిల్లాకు రోప్ వే వంటి అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ వేగవంతం చేసేందుకు రెవెన్యూ శాఖ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. డంప్ యార్డ్ సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు... ఆర్ఓ ను సరెండర్ చేయాలని కార్పొరేటర్లు వినతి ఖమ్మం ఆర్ఓ సుధాకర్ ను సరెండర్ చేయాలని కార్పొరేటర్లు వినతి... ఖమ్మం కార్పొరేషన్ లో రెవిన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ను వెంటనే సిడిఎమ్ఏకు సరెండర్ చేయాలని కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ,సిపిఎం, పార్టీలకు చెందిన కార్పొరేటర్లు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అతనిపై అనేక అవినీతి అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయని విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఖమ్మం కార్పొరేషన్లో అవుట్సోర్సింగ్ విధానంలో టెక్నికల్ వర్కర్లుగా పనిచేస్తున్న 16 మంది ఉద్యోగుల వేతనాలను పెంచాలని కార్పొరేటర్లు చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ అంగీకరించారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులు విధుల్లో ఉండే చనిపోతే దాన ఖర్చుల నిమిత్తం 10,000 మాత్రమే ఇస్తున్నారని వాటిని 20 ఏళ్లకు పెంచాలని బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,సిపిఐ కార్పొరేటర్ బిజీ క్లైమేట్ లు చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ అంగీకరించారు .సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, నగర ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా కార్పొరేటర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర ప్రజలకు నాణ్యమైన పౌర సేవలు అందించడం మన ప్రధాన బాధ్యత అని అన్నారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. నగరంలోని ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన లక్ష్యంతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నా మన్నారు. రహదారుల విస్తరణ, డివైడర్ల సుందరీకరణ, ఆధునిక, సురక్షిత ఫుట్ పాత్ ల నిర్మాణం చేస్తున్నామన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. నగర పరిధిలో 2 కోట్ల 50 లక్షలతో ముఖ్యమైన రహదారుల విస్తరణ పనులు చేపట్టామన్నారు. ఈ సంవత్సర కాలంలో 23 కిలోమీటర్ల మేర సిసి రోడ్లు, 18 కిలోమీటర్ల సిసి డ్రెయిన్ల నిర్మాణం చేపట్టామన్నారు. అమృత్ పథకం క్రింద 229 కోట్లతో చేపట్టిన మంచినీటి సరఫరా పనులు తుది దశలో ఉన్నాయన్నారు. విలీన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నా మన్నారు. కుక్కల సమస్యను పరిష్కరి స్తామన్నారు. అందరి సహకారంతో ఖమ్మం నగరపాలక సంస్థను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మేయర్ తెలిపారు. బడ్జెట్ 202627 అంచనాలను సభకు నగరపాలక సంస్థ పరిపాలన అధికారి సిహెచ్. శ్రీనివాస్ వివరించారు. పన్నుల వనరుల క్రింద 50.43 కోట్లు, పన్నేతర వనరుల ద్వారా 96.94 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్ ల ద్వారా 7.90 కోట్లు, మొత్తంగా 104.84 కోట్ల ఆదాయ అంచనా ఉందన్నారు. ఖర్చుల క్రింద చార్జ్ ఖర్చులు 63.44 కోట్లు, నిర్వహణ ఖర్చులు 18.03 కోట్లు, విలీన గ్రామాలు, పబ్లిక్ ఏమిటెన్స్, వార్డ్ బడ్జెట్ క్రింద 16.01 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్ లు, రుణాల క్రింద 7.90 కోట్లు, క్యాపిటల్ ప్రాజెక్ట్ ఫండ్స్ క్రింద 91.02 కోట్లు గా అంచనా వేశారు. సాధారణ కౌన్సిల్ సమావేశంలో 4రూ. 74.09 కోట్లకు సంబంధించి 22 అంశాలను కౌన్సిల్ ఆమోదం కొరకు నగరపాలక సంస్థ మేనేజర్ జి. శ్రీనివాసరావు సమర్పించారు. ఇందులో 984 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్ల వేతనం మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు, 20 మంది డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది వేతనములు మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు ఇద్దరు మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గౌరవ వేతనం మంజూరుకు, నలుగురు టెక్నికల్ అసిస్టెంట్స్ వేతనాలు మంజూరుకు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ గౌరవ వేతనం మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు, ఒక తహసీల్దార్‌కీ సేవలు ఔట్ సోర్సింగ్ పద్ధతిపై వినియోగించుకొనుటకు, పారిశుధ్య, మల్టిపర్పస్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున ప్రస్తుత వేతనానికి అదనంగా చెల్లించుటకు, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన ఔట్ సోర్సింగ్ కార్మికుడు మల్లెపాక శివకుమార్ కుటుంబానికి పరిహారం క్రింద 2 లక్షలు చెల్లింపులు ఉన్నాయి. సమావేశంలో కార్పొరేటర్లు తీగల వంతెన నిర్మాణం ద్వారా షాపులు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. సంక్షేమ పథకాల శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలకు ప్రతిపక్ష కార్పొరేటర్లను పిలవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న వారి విడతల వారి విచారణ త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. నగరంలో ఇఎస్ఐ ఆసుపత్రి వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధం, వీధిలైట్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టాలని, జిపిఎస్ ద్వారా పన్నుల అసెస్మెంట్ చేయాలని అన్నారు. పబ్లిక్ తాయిలెట్ల నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. సిసి రోడ్ల నిర్మాణం తర్వాత సైడ్ మట్టి పనులు చేయట్లేదని, దీనితో ప్రమాదాలు జరుగుతున్నాయని, సదరు కాంట్రాక్టర్ తో పనులు పూర్తి చేయించాలన్నారు. కరంట్ పోల్ వేసేప్పుడు సమాచారం ఇవ్వాలని, సంబంధిత అధికారులు సమన్వయం చేయాలని తెలిపారు. నగరంలో పెయిడ్ పార్కింగ్ లు ఏర్పాటు చేయాలన్నారు. తమ తమ డివిజన్లలో సమస్యలను ఈ సందర్భంగా కార్పొరేటర్లు అధికారుల దృష్టికి తెచ్చారు. త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి హైకోర్టులో దెబ్బ..

### మొదటి పేజీ తరువాయి..

ప్రభాతవార్త ప్రతినిధి ఖమ్మం

ఖమ్మం అర్బన్ మండలంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల పై యధాస్థితి కొనసాగించాలని రాష్ట్ర హైకోర్టు బుధవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ను, ఖమ్మం డివిజన్ ఆర్డిఓను ఆదేశించింది. బుదాన్ భూముల్లో ఇండ్లు కోల్పోయి అర్హుల జాబితాలో లేని 24 మంది బాధితులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు పై విధంగా ఆదేశాలు జారీ చేసింది. భూదాన్ భూముల్లో దాదాపు 800 మందికి పైగా గత పది సంవత్సరాల నుండి ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్నారు. గత నెల 24వ తేదీన కోర్టు ఆదేశాల మేరకు సీసీఎల్ఏ పేర్కొన్న విధంగా భూదాన్ భూములను స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. కోర్టు ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులు, పోలీసుల సహకారంతో భూధానుభూములో అక్రమంగా ఇల్లు నిర్మించుకున్న వారి ఇండ్ల మొత్తాన్ని కూల్చి వేశారు. ఆ తరువాత ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఇల్లు కూల్చిన వెంటనే ప్రతిపక్ష పార్టీ నేత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బాధితులను పరామర్శించడం వారికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది . ఆ తరువాత బిజెపి, వామపక్ష పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇండ్లు కోల్పోయిన బాధితులకు అండగా నిలిచారు. వారిని పరామర్శించి తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఖమ్మం వచ్చి బాధితులకు అండగా నిలబడి నిరాహార దీక్ష చేపట్టారు. దాదాపు ఆరు గంటలు ఆమె బాధితుల పక్షాన నిలబడి ఆందోళన చేయడం జరిగింది. . ఆ తర్వాత కవితను పోలీసులు ఖమ్మం నుండి హైదరాబాదుకు తరలించినప్పటికీ ఆమె జాగృతి కార్యాలయంలో సైతం దీక్ష కొనసాగించారు. ఇదే క్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఈనెల 1వ తేదీన బాధితులను పరామర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. 15 రోజుల్లో అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు,ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు ఆ వెంటనే జిల్లా కలెక్టర్ జిల్లాలో ఉన్న 25 మంది తహసిల్దారులతో సర్వే నిర్వహించారు. ఇల్లు లేని అసలైన లబ్ధిదారులను గుర్తించారు. అధికారుల సర్వే ప్రకారం ఇల్లు కోల్పోయిన వారిలో 311 మందికి ఇల్లు, ఇళ్ల స్థలాలు లేవని మరో నూట పదిమందికి వారి సొంత గ్రామాల్లో ఇంటి స్థలం ఉంది కానీ ఇల్లు లేదని అధికారులు నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. అధికారుల సర్వే ప్రకారం జిల్లా కలెక్టర్ అర్హులైన వారందరితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఆ వెంటనే ఖమ్మం జిల్లాకు చెందిన డిప్యూటీ సీఎం మల్లుబట్టి విక్రమార్క రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగలి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి 311 మందికి ఇళ్ల పట్టాలు అందజేశారు. ఇల్లు లేని వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారు. మంత్రుల ఆదేశాల మేరకు భూదాను భూముల్లో వెనువెంటనే గృహ నిర్మాణాలను లబ్ధిదారులు చేపట్టారు. ముగ్గులు పోసి ఇంటి నిర్మాణ పనుల్లో నిమగ్నమయ్యారు. మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో భూదాన భూముల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు. ఇది ఇలా ఉండగానే ఇండ్లు కోల్పోయి అర్హుల జాబితాలో లేని 24 మంది లబ్ధిదారులు రాష్ట్ర హైకోర్టును ఈ నెల 13న ఆశ్రయించారు. తాము సర్వస్వం కోల్పోయామని, ఉండటానికి ఇల్లు లేదని, అసలైన బాధితులను గుర్తించాలని, నష్టపోయిన బాధితులు అందరికీ భూదాన భూముల్లోనే ఇళ్ల స్థలం ఇల్లు మంజూరు చేయాలని హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఇరువాదనలు విన్న హైకోర్టు ప్రస్తుతం భూదాన భూములు యధాతధంగా ఉంచాలని ఆదేశించింది. అదేవిధంగా ఇల్లు కోల్పోయిన నిరుపేదల్లో ప్రభుత్వ అధికారులు పేర్కొంటున్న 311మంది మాత్రమే కాదని అక్కడ ఇల్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వాలని హైకోర్టు ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఖమ్మం ఆర్ డి ఓ కి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో హైకోర్టును ఆశ్రయించిన నిరుపేదలు హైకోర్టు స్టేటస్ కో ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## సుప్రీం తీర్పుకి విరుద్ధంగా "ముల్కలపల్లి ఒప్పందం" !?

### మొదటి పేజీ తరువాయి..

నిబంధనలు.,భయభక్తులు.,పాపభీతి.., ఇలాటివేమీ లేకుండా కొందరు అధికార్లు అన్నీ వదిలేసి మరీ దుర్మార్గాలకొడిగడుతున్న భయంకర నిజాలు క్రమేపీ బయటపడుతున్నాయి. ఇక్కడి ఓ ప్రధాన రెవెన్యూ గ్రామంలో మహిళా తహశీల్దార్ ఒకరు తానేం చేస్తున్నారో తనకే స్పృహలేక.,ఒరిజినల్ పట్టాదారుతో నిమిత్తంలేకుండా షుమారు రూ.5కోట్ల ఖరీదైన 1/70 లోని సాగుభూమిని నిబంధనలకు విరుద్ధంగా ఇతరుల పేరిట మార్చిపారేశారు. ఐతే దీనిపై బాధితులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తూ పోరాటం సాగిస్తున్న స్థితిలో.,ఆ మధ్యన ముల్కపల్లి కేంద్రంగా "రాజీ ఒప్పందం" ఒకటి కుదిరినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. గిరిజన చట్టాలకు విరుద్ధంగా సాగిన దుర్మార్గపు లావాదేవీలకు ఆ అధికారి మద్దతిస్తూ.,బాధితులు తమ పోరునుంచి ఉపసంహరించుకునేందుకు ఈ సార్ సారధ్యం వహించి.,ఆ పుణ్యకార్యాన్ని స్వయంగా తన చేతలతోనే పూర్తి చేసినట్లు చెబుతున్నారు.

### ఈయన చర్యలు సుప్రీం తీర్పుకి విరుద్ధం

నోటిఫైడ్ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో అందునా 1/70 సవరణలు అమలవుతున్న తెలుగురాష్ట్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ గిరిజనేతర వ్యక్తుల మధ్యన భూలావాదేవీలను రెవెన్యూ అనుమతించరాదు. ఒకవేళ ఆవిధంగా చేస్తే అందుకుబాధ్యులైన అధికారులపై శాఖాపరచర్యలతో పాటు క్రిమినల్ ప్రొసీడింగ్స్ కూడా చేపట్టే వీలున్నది. మిస్‌కాండక్ట్ కింద డిస్మిస్ చేయడానికీ ప్రొవిజన్స్ పెట్టారు. జితేంద్రసింగ్ వర్సెస్ స్టేటాఫ్ మధ్యప్రదేశ్ కేసులో (2021 సంవత్సరం) సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని ఇక్కడ ప్రధానంగా ప్రస్తావించాలి. అందులో చెప్పిందేమంటే.,షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజనేతరుల మధ్యన ఏదేని వ్యక్తుల "ల్యాండ్ టైటిల్" ని మ్యుటేషన్ ద్వారా నిర్ణయించే అధికారం..హక్కూ తహశీల్దార్‌కు లేదన్నారు. ఆయన కేవలం నీటితీరువా (ఫిస్కల్ పర్పస్) వసూళ్ళు.,అలానే ఏజన్సీలో సాగుభూముల అడ్డగోలు మ్యుటేషన్లను అడ్డుకోవడం., తమపైని ఉన్నతాధికారులకు నివేదించి చర్చలకు సిఫార్స్ చేయడం వంటివాటికి మాత్రమే పరిమితమన్నారు. అంతే తప్ప చట్టాన్ని ధిక్కరించి దుర్మార్గమైన రెవెన్యూ ఎంట్రీస్‌కి ఈ అధికారులు పాల్పడరాదని చాలా గట్టిగా స్పష్టం చేశారు.

### సమత వర్సెస్ స్టేటాఫ్ ఆంధ్రప్రదేశ్

సమత వర్సెస్ స్టేటాఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులోనూ 1997లో భారత అత్యున్నత న్యాయస్థానం ఏజన్సీలో అక్రమ భూయాజమాన్య హక్కుల బదిలీలు అలానే లీజ్ లు చెల్లవని తీర్పు చెప్పింది. దీన్ని దేశవ్యాప్త బెంచ్‌మార్క్ జడ్జిమెంట్‌గా పరిగణిస్తున్నారు. విశాఖ మన్యంలో గనుల తవ్వకాలకోసం అప్పటి ఉమ్మడి ఎపి సర్కార్ 1/70 సవరణ విషయంలో కొన్ని మార్పులు చేసి.,గిరిజనేతరుల ప్రమేయాన్ని తెచ్చిపెట్టాలని ప్రయత్నించింది. ఈనేపథ్యంలో "సమత" అనే పర్యావరణ ప్రేమిక స్వచ్ఛంద సంస్థ ఒకటి ప్రభుత్వ ఈ నిర్ణయాన్ని కోర్టుల్లో సవాల్ చేసింది. కొన్నేళ్ళపాటు ఇది రకరకాల మలుపులు తిరుగుతూ చివరికి సుప్రీంకోర్టుకి చేరగా., పైన చెప్పిన అంశాలతో కూడిన ఫైనల్ ఆర్డర్ ఇచ్చారు. ఏదేని రెవెన్యూ అధికారి 1/70 సవరణని ధిక్కరించి.,గిరిజనేతరుల మధ్యన దొంగ మ్యుటేషన్ ఇస్తే దాన్ని అత్యంత హేయమైన..తీవ్రమైన నేరంగా (కాగ్నిజబుల్ అఫెన్స్) గా పరిగణించాలని పేర్కొన్నారు. ఈ తీర్పు కారణంగా మన్యంలో ఈరోజుకీ మైనింగ్ అంశం ముందుకు వెళ్ళలేదు.

### పి.రామిరెడ్డి వర్సెస్ స్టేటాఫ్ ఆంధ్రప్రదేశ్

ఈ కేసులోనూ ఉమ్మడి ఎపి హైకోర్టు 1988లో అనేక నియమాలను సూచించింది. ఎక్కడైతే 1/70 సవరణలు అమల్లో ఉంటాయో.,అక్కడి తహశీల్దార్‌లు చాలా బాధ్యతాయుతంగా నిజాయితీగా పనిచేయాలన్నారు. భారత రాజ్యాంగంలోని 5వ అధికరణ (ఫిఫ్త్ షెడ్యూల్ ద్వారా గిరిజనులకు సంక్రమించిన భూయాజమాన్య హక్కుల పరిరక్షణ ఈ అధికారులదేనని.,అనవసర అవినీతి రెవెన్యూ మ్యుటేషన్లకు అవకాశమిస్తే అది క్రమేపీ ఏజన్సీలో గిరిజన గిరిజనేతర వ్యక్తుల మధ్యన లేనిపోని సంఘర్షణలకు దారితీసి సమాజ అశాంతికి కారణమవుతుందని కూడా ఈ తీర్పులో న్యాయస్థానం ముందుచూపుతో జాగ్రత్తలు చెప్పడం గమనార్హం.

### బుర్రలేని రెవెన్యూతో అందరికీ అవస్థలే

పైన ఉదహరించినటువంటి అన్ని కేసుల్లో న్యాయస్థానాలు రెవెన్యూ అధికారులకు హద్దులు గీసినా వాళ్ళు వాటన్నింటినీ లెక్కచేయకుండా స్వయంగా ఓ తహశీల్దారే.. బాధితులను కూర్చోబెట్టి రాజీ కుదిర్చారంటే ఏమనాలి. తప్పులేదు., ఇంతకుముందే చెప్పినట్లు గిరిజనేతర రైతులుకూడా స్వేఛ్ఛగా పట్టాహక్కుల్ని అనుభవించాలి. ఐతే ఈ ముల్కలపల్లి ఒప్పందం అంశంలో ఆ అధికారి "తప్పులో కాలేశారు". బాధిత పట్టాదార్లు ఒకరైతే ఈ ఆస్థితో సంబంధం లేని బయటివ్యక్తులెవరితోనో ఫిర్యాదు ఉపసంహరణకు రాజీ కుదిరిస్తే అదెలా అక్కరకు వస్తుంది. చేసే పనయినా సక్రమంగా లేకపోతే ఎలా. దీనివల్ల ఇప్పుడేమైంది..ఆ కుటుంబంలో మనస్పర్థలు వచ్చి "మా ఆస్తుల వ్యవహారంలో సెటిలవ్వడానికి మీరెవరు" అంటూ అసలైన వారు మళ్ళీ తెరమీదకొచ్చారు. లక్షలు పోసి కొనుక్కున్న గిరిజనేతర రైతులకు కనీసం చట్టానికి దొరక్కుండానయినా మ్యుటేషన్లు చేసి పెడితే వారికీ అవస్థలు ఉండవు. కానీ దమ్మపేట రెవెన్యూలో స్వయంగా అధికారులే గిరిజనేతరుల పాలిట శాపమయ్యారనే అపప్రద మిగులుతున్నది.

## ఘన వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ మిషన్ గ్రామీణ్ లో భాగంగా పర్యావరణ విద్య అవగాహన పై పాల్వంచ డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ కోఆర్డినేటర్ రేవతి విద్యార్థులకు తడి చెత్త పొడి చెత్త ,ప్రమాదకర చెత్త వర్మి కంపోస్ట్ ఎలా తయారవుతుంది అనే విషయం మీద అవగాహన కల్పించారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి డంపింగ్ షెడ్ వరకు ర్యాలీగా వెళ్లి డంపింగ్ షెడ్ లో వర్మి కంపోస్ట్ తయారీ గురించి సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలు గురించి తడి చెత్త పొడి చెత్తను వేరు చేయడం వాటి ద్వారా ఎరువులను తయారు చేసే విధానాన్ని



వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డీఓ రవి,ఎంపీడీవో జమాల్ రెడ్డి గ్రామపంచాయతీ సర్పంచ్ గుండి బాబురావు, ఉపసర్పంచ్ మహంకాళి రామారావు, పాలకవర్గం సభ్యులు దుర్గ,లక్ష్మి ,బత్తుల శిరీష, కరం సామ్రాజ్యం, పంచాయతీ కార్యదర్శి స్పందన, ఈజీఎస్ సిబ్బంది, పాల్వంచ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, మల్టీ పర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌ని కలిసిన పాయం రవివర్మ

**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:** బుధవారం భద్రాచలం పర్యటనకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని కలిసి ఈ ప్రాంతంలో ఉన్న వివిధ ప్రధాన సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చి వివరించిన భద్రాచలం ఆదివాసి సమితి ప్రధాన కార్యదర్శి మరియు న్యాయవాది పాయం రవి వర్మ. ఈ సందర్భంగా భద్రాచలం కేంద్రంగా ఎస్సీ ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేయాలని, అట్రాసిటీ కేసుల విచారణలో జాప్యం జరగకుండా త్వరగతిన విచారణ పూర్తి చేయాలని మరియు బాధితులకు నష్టపరిహారం పెంచాలని కోరారు. అదేవిధంగా సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ మరియు స్పెషల్ అసిస్టెంట్ ఏజెంట్ టు ది గవర్నమెంట్ మొబైల్ కోర్టుని రద్దు చేస్తూ రెవెన్యూ సెక్రెటరీ ఇచ్చిన జీఓఆర్టీ నెం.70ను వెనక్కి తీసుకునేలా ప్రభుత్వంతో మాట్లాడి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించి తక్షణమే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.



## పర్ణశాలను సందర్శించిన ఎస్సీ ఎస్టీ చైర్మన్

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్



చైర్మన్ బక్కి వెంకటయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను సందర్శించి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు పర్ణశాల లోని



దేవాలయం వద్ద ఆలయ మర్యాదలతో ఆయన్ను అధికారులు ఆలయ పూజారులు ఆలయంలోనికి తీసుకుని వెళ్లి వెళ్లారు అనంతరం చైర్మన్ కుటుంబ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు పర్ణశాల చరిత్రను ఆలయ అధికారులు పూజారులు చైర్మన్ కి వివరించారు దేవాలయం పక్కనే ఉన్న గోదావరి నది లో బోటు షికారు చేశారు ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సీ కార్పొరేషన్ అధికారులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా గిఫ్ట్ ప్యాకెట్లు అందజేత

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు అందించే గిఫ్ట్ ప్యాకెట్లను నగదును భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకటరావు క్యాంపు కార్యాలయంలో బుధవారం మండల అధికారులు అందజేశారు స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలతో దుమ్ముగూడెం తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ చేతులమీదుగా దుమ్ముగూడెం మండలంలోని ముస్లిం సోదరులకు 90 గిఫ్ట్ ప్యాకెట్లు 35 వేల రూపాయల నగదును అందించారు ముస్లిం సోదరులకు తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు దుమ్ముగూడెం మండలానికి చెందిన ముస్లిం



సోదరులు మండల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో వేలం పాటలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో పర్ణశాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వివిధ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల 23వ తేదీ న 2026 27 సంవత్సరానికి గాను వాహన పార్కింగ్ బోటి షికారు మరుగుదొడ్ల నిర్వహణకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు వేలం పాటలో పాల్గొనే అభ్యర్థులు ఎస్టీ కేటగిరీకి చెందిన వారు అర్హులని గ్రామపంచాయతీ నియమ నిబంధనలు పాటించాలని ఆయన ప్రకటనలో తెలిపారు.

## నిరుపేద ముస్లిం సోదరులకు ఈద్ రంజాన్ తోఫా పంపిణీ

- నిరుపేద ముస్లిం కుటుంబాల్లో ఆనందం
- జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహిమూద్ ఖాన్

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ తోఫా అందించడం ఆనందంగా ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్ అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె ఆర్ కె ప్రసాద్ చేతుల మీదుగా బుధవారం ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహిమూద్ ఖాన్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న 12 మసీదుల పరిధిలో ఉన్న నిరుపేద ముస్లింలకు ఈ



రంజాన్ తోఫా రాష్ట్ర ప్రభుత్వం అందించిందని పేర్కొన్నారు. పవిత్రమైన రంజాన్ మాసం అంతా ఉపవాసం దీక్షలు చేపట్టిన ప్రతి ముస్లిం ఈ నెల 21వ తేదీన రంజాన్ పండుగ జరుపుకోనున్నారని ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యు డి సి హుస్సేన్ ముస్లిం మత పెద్దలు, పాష తదితరులు పాల్గొన్నారు.

## సుకన్య సమృద్ధి ఖాతా వల్ల ఎంతో ఉపయోగాలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** పోస్టల్ శాఖ లో సుకన్య సమృద్ధి ఖాతా తెరవడం వల్ల ఆడపిల్లలకు ఎంతో ఉపయోగాలు ఉంటాయని పోస్టల్ శాఖ సిబ్బంది తెలిపారు దుమ్ముగూడెం మండల పరిధిలోని కమలాపురం బ్రాంచ్ పోస్ట్ కార్యాలయం ఆధ్వర్యంలో పది సంవత్సరాల లోపు బాలికలకు సుకన్య సమృద్ధి ఖాతాలను తెరిచారు పోస్టల్ ఏఎస్పి సూర్యప్రకాష్ ఆదేశాలతో కమలాపురం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ నందిని ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో ఇంటింటికి తిరిగి పది సంవత్సరాలలోపు బాలికలకు ఖాతాలను తెరిచారు ఈ ఖాతా వల్ల ఆడపిల్లలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని పోస్టల్ సిబ్బంది ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో మెయిల్ వర్సెస్ సుధీర్ కుమార్ ఏబీపీఎం చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిని సమాధి చేస్తున్న మోడీ సర్కార్

**సారపాక ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిని ఉపాధి కార్మికులకి అందకుండా దొరకకుండా అంబానీకి ఆదానీల కు దగ్గరకు చేరువయ్యే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ఉపాధి పనిని సందర్శిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు కోయగూడెం పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి కార్మికుల ని సందర్శించారు రెండు ఫోటోలు పేరుతో మధ్యాహ్నం రెండింటి దాకా ఉంచుతున్నార ని యాప్ డౌన్లోడ్ కావడం లేదని నెట్టు అందుకోవటం లేదని అనేకమైన ఇబ్బందులకు గురవుతున్న ఉపాధి కార్మికులు ఎర్రటి ఎండలో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మడకం రామయ్య బంగారమ్మ తిరుపతమ్మ రమణ రాజేశ్వరి కుంజా లక్ష్మి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



## నవోదయలో సీటు సాధించిన బ్రిలియంట్ విద్యార్థి..

**సారపాక ప్రభాతవార్త:** మంగళవారం ప్రకటించిన 2026 - 27 విద్యా సంవత్సరంకై నవోదయ ఫలితాలలో సారపాక బ్రిలియంట్ కోచింగ్ సెంటర్ నుండి ఎం. జస్వంత్, నవోదయ లో సీటు సాధించాడు ఇందుకు గాను తోటి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్.బి ఎన్ ఆర్ గారు మాట్లాడుతూ బ్రిలియంట్ కోచింగ్ సెంటర్ నుండి ఎందరోవిద్యార్థులు నవోదయ సైనిక్ స్కూల్ లో సీట్లు సాధించడం ఎంతో గర్వంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తూ జస్వంత్ కి అభినందనలు తెలియజేసారు . రాబోయే రెండవ లిస్ట్ లో కూడా నవోదయ లో సీట్లు సాధిస్తామనే ఆశాభావాన్ని తెలిపారు. ఈ మధ్య ప్రకటించిన సైనిక్ స్కూల్ ఫలితాలలో కూడా ఏకంగా ఏడుగురు విద్యార్థులు బ్రిలియంట్ కోచింగ్ నుండి సీట్లు సాధించారని ఒక ప్రకటనలో తెలియజేసారు.



## నవోదయ పాఠశాలకు నలుగురు ఎంపిక

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కిడ్స్ క్యాపిటేషన్ పాఠశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థులు నవోదయ ఎంట్రన్స్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి సీట్లు సాధించారు పాఠశాలలో చదువుతున్న బొగ్గం చైతన్య కాటిబోయిన అక్షయ మామిడి సాయి చరణ్ కిలాని తేజశ్రీ అనే విద్యార్థులు నవోదయ ఎంట్రన్స్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించారు నవోదయ ఎంట్రన్స్ లో ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.



## కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ పాత్ర కీలకం: ఎస్.జె.కె. అహ్మద్

పాల్వంచ టౌన్, మార్చి 18(ప్రభాతవార్త): కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సేవాదళ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.జె.కె.అహ్మద్ అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ సూచనల మేరకు బుధవారం పాల్వంచ పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో ఎస్.జె.కె.అహ్మద్ ఆధ్వర్యంలో సేవాదళ్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువకులు, పెద్దలు, కాంగ్రెస్ అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. పలువురు ఆయన సమక్షంలో ఆన్‌లైన్ ద్వారా సభ్యత్వం పొందారు. ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చరిత్రలో సేవాదళ్‌కు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావాలను పెంపొందించే వేదికగా



సేవాదళ్ నిలుస్తుందని తెలిపారు. సమాజానికి చేరువగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన సంస్థగా సేవాదళ్ గుర్తింపు పొందిందని అన్నారు. సేవాదళ్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని సంస్థను మరింత శక్తివంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవి రాఘవులు, శేషగిరిరావు, సొమ్మిశెట్టి సంపత్ కుమార్, ఎస్.కె.వసీం, పాషా, హరి సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.




## కార్మికులు, భద్రత, సంక్షేమ కోసమే కొత్త లేబర్ కోడ్స్

- బిఎంఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు

కొత్తగూడెం టౌన్, మార్చి 18 ప్రభాతవార్త:



బిఎంఎస్ ప్రధాన కార్యాలయంలో కేంద్ర ఉపాధ్యక్షులు దొడ్డి నిర్మల అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ... కార్మికుల మేలుకోసమే కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా మార్చిందని వీటిని అమలు చేసేందుకు సింగరేణి అధికారులు కాంట్రాక్టర్లకు, కార్మికులకు తప్పనిసరిగా అవగాహన కల్పించాలని డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు కోరినారు. కార్మికుల సంక్షేమ హక్కులు భద్రత, వేతన నిర్మాణం. పారదర్శక ఉద్యోగ వ్యవస్థ కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త లేబర్ కోడ్స్ ను రూపొందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో దొడ్డి నిర్మల, ఎర్ర రాకేష్, గుర్రం సృజన్, పిట్టల రాజశేఖర్, మంద అజయ్, శేష సాయి, సంతోష్ నాయక్, లావుడియా నవీన్ , మాధురి , మానస ,వెంటేష్, కొమ్మ నాగేశ్వరరావు , విజయ్ , సురేష్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచాలి

- రుణాల మంజూరును పెంచేందుకు బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాలి...

- సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం, మార్చి 18 ప్రభాతవార్త: జిల్లాలో ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచేందుకు బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. డిసెంబర్–2025 త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్‌ఆర్‌సీ) సమావేశం బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించగా, లీడ్ బ్యాంక్ మేనేజర్, నాబార్డ్ ప్రతినిధులు, వివిధ వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకుల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రాధాన్యతా రంగ రుణాల లక్ష్యాలు మరియు సాధనపై సమగ్ర సమీక్ష నిర్వహించబడింది. 31122025 నాటికి జిల్లాలో మొత్తం ప్రాధాన్యతా రంగంలో 4945.28 కోట్ల లక్ష్యానికి గాను 4010.50 కోట్లు మంజూరు చేయబడగా, 81.10 శాతం సాధన నమోదైనట్లు సమావేశంలో వెల్లడించారు. వ్యవసాయ రంగంలో 3899.28 కోట్ల లక్ష్యానికి గాను 3339.70 కోట్లు మంజూరు చేసి 85.65 శాతం సాధన నమోదైంది. ఇందులో పంట రుణాలు 2291.82 కోట్ల లక్ష్యానికి గాను 1415.69 కోట్లు (61.77 ), అగ్రి టర్మ్ లోన్స్ 1416.09 కోట్ల లక్ష్యానికి గాను 1280.21 కోట్లు (90.40 ), అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 31.41 కోట్ల లక్ష్యానికి గాను 18.44 కోట్లు (58.71 ), అనుబంధ కార్యకలాపాలు 159.97 కోట్ల లక్ష్యానికి గాను 625.35 కోట్లు (390.92 ) మంజూరు చేయబడినట్లు వివరించారు. ఎంఎస్ఎంఈ రంగంలో ..847.80 కోట్ల లక్ష్యానికి గాను ..563.90 కోట్లు మంజూరు చేసి 66.51 శాతం సాధన నమోదైంది. విద్యా రుణాల్లో 13 కోట్ల లక్ష్యానికి గాను 9.70 కోట్లు (74.62 ), గృహ రుణాల్లో 26.30 కోట్ల లక్ష్యానికి గాను 21.68 కోట్లు (82.43 ) మంజూరు చేశారు. సామాజిక మౌలిక వసతుల రంగంలో 3.30 కోట్ల లక్ష్యానికి గాను 0.33 కోట్లు మాత్రమే మంజూరు కావడంతో 10 శాతం సాధన నమోదైందని తెలిపారు. ఈ సందర్భంగా రైతు రుణాల పంపిణీ అంశంపై బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పంట రుణాల పంపిణీ తక్కువగా వున్న బ్యాంకు అధికారులను తక్కువగా ఉండటంపై కారణాలను ఆరా తీశారు. రైతులు తమ రుణాలను సకాలంలో రీన్యువల్ చేసుకునే అంశంపై విస్తృత అవగాహన కల్పించాలని, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పునరుత్పాదక ఇంధన రంగంలో 3.24 కోట్ల లక్ష్యానికి గాను 12.37 కోట్లు మంజూరు చేసి 381.79 శాతం సాధన నమోదవడం సానుకూలంగా ఉన్నదని తెలిపారు. ఇతర విభాగాల్లో 152.35 కోట్ల లక్ష్యానికి గాను 62.82 కోట్లు (41.23 ) మంజూరు చేయబడినట్లు వివరించారు. స్వయం సహాయక సంఘాలు – బ్యాంక్ లింకేజీ, ఎస్సీఏల తగ్గింపు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు (పీఎం స్వనిధి, పీఎంఈజీపీ, పీఎం ముద్ర, పీఎం విశ్వకర్మ, పీఎంఎఫ్ఎంఈ, ఏఐఎఫ్) పై సమీక్ష నిర్వహించి, అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో బ్యాంకింగ్ సేవలు ప్రతి గ్రామానికి విస్తరించేలా చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి లక్ష్య సాధనలో ముందుండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. అనంతరం నాబార్డ్ వారు రూపొందించిన పొటెన్షియల్ లింక్ క్రెడిట్ ప్లాన్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, రిజర్వ్ బ్యాంక్ అధికారులు నాబార్డ్ అధికారులు సంబంధిత శాఖల అధికారులు అన్ని బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లను ప్రతి మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేయాలి...

- పిసిపిఎన్‌డిటి జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం

- జిల్లా వైద్య అధికారి తుకారాం రాథోడ్

కొత్తగూడెం, మార్చి 18 ప్రభాతవార్త:



జిల్లా కార్యాలయంలో పిసిపిఎన్‌డిటి జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని స్కానింగ్ సెంటర్లను ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అలాగే ఫారమ్ ఎఫ్ ను సక్రమంగా పూరించి రిజిస్టర్‌ను కచ్చితంగా నిర్వహించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా, అక్రమ గర్భస్రావాలు నివారించడానికి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆడపిల్లల సంరక్షణకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అదేవిధంగా గైనకాలజిస్ట్ వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా అబార్షన్ కిట్లు విక్రయించకుండా నిరోధించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ మొక్కటేశ్వరరావు (పీడియాట్రిషన్, సీహెచ్ బూర్గంపాడు), డాక్టర్ అనూష లక్ష్మి (గైనకాలజిస్ట్), ఎండి అస్గర్ హుస్సేన్ (డిపిఆర్ఓ), పిఒఎంహెచ్ఎన్ డాక్టర్ చైతన్య, డాక్టర్ హరీష్ (డిప్యూటీ డెమో), నాగలక్ష్మి పాల్గొన్నారు.



## గ్రామాల్లో గుడుంబా తయారీ, వినియోగాన్ని అరికట్టాలి...

- మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం పై ఉక్కుపాదం..
- గంజాయి సాగు ఎక్కడైనా గుర్తిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి
- సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం, మార్చి 18 ప్రభాతవార్త:




జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ రవాణా, సాగు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి మాదకద్రవ్య నియంత్రణ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ చెక్‌పోస్టుల వద్ద నిశిత తనిఖీలు నిర్వహించేందుకు అవసరమైన ఆధునిక యంత్రాల ఏర్పాటుపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. గ్రామాల్లో గుడుంబా తయారీ, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి శాఖ తమ పరిధిలో చేపట్టిన చర్యలు, తనిఖీలు, నమోదు చేసిన కేసుల వివరాలతో కూడిన సమగ్ర నివేదికలను ప్రతి నెల సమర్పించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు మారుమూల ప్రాంతాల్లో నిశితంగా పరిశీలనలు జరిపి గంజాయి సాగు ఎక్కడైనా గుర్తిస్తే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ప్రతి బుధవారం మాదకద్రవ్యాలపై అవగాహన తరగతులు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల పరిధిలో 100 మీటర్ల లోపల పాన్ షాపులు, దుకాణాల్లో సిగరెట్లు లేదా మాదకద్రవ్యాల విక్రయాన్ని అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ... రవాణా శాఖ తనిఖీలను ముమ్మరం చేయాలని, తనిఖీల వివరాలు మరియు నమోదు చేసిన కేసుల వివరాలను సమయానుకూలంగా అందించాలని కోరారు. వైద్య శాఖ పరిధిలో నిర్వహిస్తున్న డిఅడిక్షన్ కేంద్రాల్లో నమోదైన కేసుల వివరాలను తెలియజేయాలని సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లా కావడంతో మాదకద్రవ్యాల రవాణా అధికంగా ఉండే అవకాశముందని, గత నెలలో సుమారు 6000 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాలనీల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ నార్కోటిక్ డాగ్స్ సహాయంతో రాష్ట్రంలోనే తొలిసారిగా కేసులు నమోదు చేసినట్లు వివరించారు. కళాశాలల్లో మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని, అధికంగా బానిసలైన వారిని డిఅడిక్షన్ కేంద్రాలకు తరలిస్తున్నామని ఎస్పీ తెలిపారు. సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తుకారం రాథోడ్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విని, పోలీస్, అటవీ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధికారులకు సవాల్ విసురుతున్న ఇసుక మాఫియా

– ఇసుక కోసం గోస పడుతున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు
– అధికారిక రీచ్ ఏర్పాటు చేయాలంటున్న మండల ప్రజలు

**అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 18:**



అశ్వాపురం మండలం లో గోదావరి నది తీర ప్రాంతం ఇసుక మాఫియా వలలో చిక్కుకుంది. మండలంలో ఇసుక కావాలి అంటే ఈ గోదావరి నది తీర ప్రాంతం నుంచి మాత్రమే సరఫరా కావాలి. కానీ మండలంలో అధికారికంగా ఇసుక రీచ్ లేకపోవడంతో సామాన్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇసుక కోసం నానా గోసలు పడుతున్నారు. తలాపున గోదావరి నదిలో ఇసుక లభ్యమవుతున్నా, సామాన్యుడికి చేరవేయటంలో విఫలమవుతున్న పరిస్థితి. సామాన్యుడికి అందుబాటు రేటు కాకుండా రెట్టింపు రేట్లలో ఈ ఇసుక మాఫియా పెట్రేగిపోతుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లకు అలాగే ప్రభుత్వ పరంగా అభివృద్ధి కార్యక్రమాలకై చేపడుతున్న నిర్మాణాలకు ఇసుక అవసరమైన కారణంగా ఇదే అదనుగా భావించి ఇసుక రేట్లు రెట్టింపు అవుతున్నాయి. గోదావరి నది తీరం వెంబడి ఇసుక తోలకాలు అక్రమంగా తోలుతున్నారనే నేపథ్యంలో అధికారులు ఆ అక్రమ రవాణా ని నిలుపుదల చేసే నేపథ్యంలో గోదావరి లోకి వెళ్లే రహదారులకు కందకాలు తవ్వి అక్రమ రవాణాలను అరికడుతున్నారు. కానీ ఈ అక్రమ రవాణాలకు అలవాటుపడ్డ ఇసుక మాఫియా అధికారులు తవ్విన కందకాలను రెండు మూడు రోజుల్లోనే పూడ్చివేసి మళ్లీ గోదావరిలోకి వెళ్లి ఇసుకను తోడుతూ అక్రమ రవాణా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులకు అక్రమ రవాణా దారులకు మధ్య ఆధిపత్య పోరు ఏర్పడుతుంది. కందకం తవ్వకముందు 1500 నుంచి 1800 పలికే ఒక ట్రాక్టర్ ఇసుక రేటు కందకం తవ్విన తర్వాత 3000 నుండి 3,500 రూపాయలు పలుకుతుంది. అక్రమంగా తరలించటం నేరం అనే నేపథ్యంలో అధికారులు గోదావరికు వెళ్లే మార్గంలో కందకాలు కొడుతున్నారు. అధికారులు ఈ రవాణాపై నిషేధాజ్ఞలు విధించినప్పటికీ అధికారులు తొవ్విన కందకాలను పూడ్చివేసి మరీ అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు అంటే మాఫియా పనితీరు ఏ మేరకు వృద్ధి చెందిందో అనేది అర్థం చేసుకోవాల్సి ఉంది. అధికారులకు అక్రమ రవాణా దారులకు ఇది ఒక పెద్ద సవాల్ గా మారింది. ఈ నేపథ్యంలో ఈ ఇరువురి సవాళ్ల మధ్య బక్కచిక్కిన ఇందిరమ్మ లబ్ధిదారులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ప్రభుత్వ కార్యక్రమాలు ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకి నష్టం వాటిల్లకుండా అశ్వాపురం మండలంలో అధికారికంగా ఇసుక రీచ్ ఏర్పాటుచేసి మన ఇసుక మన వాహనం అనే పథకం ద్వారా ఇసుకను సరఫరా చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇదే అశ్వాపురం మండలం నుండి వేల కోట్ల రూపాయల తో అధికారిక ఇసుక రీచ్ ల పేరుతో అక్రమ రవాణా నడుస్తున్నా,సామాన్యుడికి అందుబాటులో ఇసుక లేదనే అపోహలు లేకపోలేదు. వాస్తవంగా మండల వ్యాప్తంగా అదే పరిస్థితి ఏర్పడ్డది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి అశ్వాపురం మండల ప్రజల అవసరాల రీత్యా అధికారికంగా ఇసుక రీచ్, ఏర్పాటు చేయాలని తద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకి, ప్రభుత్వ అభివృద్ధి పథకాల కోసం ఇసుకను అందించాలని మండల ప్రజలు విన్నవించుకుంటున్నారు.




## రంజాన్ సందర్భంగా ముస్లిం-హిందూ ఐక్యతకు నిదర్శనం

ముదిగొండ ప్రభాతవార్త:



ముదిగొండ మండలం వల్లబి గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం–హిందూ ఐక్యత మరోసారి వెలుగులోకి వచ్చింది. భక్త రామదాసు సొసైటీ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు పండుగ అవసరాల సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించడంతో పాటు మహిళలకు చీరలు కూడా అందజేశారు. భక్త రామదాసు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పోట్ల వెంకటప్రసాద్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో "ముస్లిం–హిందూ భాయ్ భాయ్" అనే నినాదం మార్మోగింది. మతభేదాలకు అతీతంగా అందరూ కలిసి పండుగను జరుపుకోవడం విశేషంగా నిలిచింది. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొనగా, లబ్ధిదారులైన ముస్లిం కుటుంబాలు ఆనందం వ్యక్తం చేసి, సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

– దేవరకొండ సత్తిబాబును పరామర్శించిన మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు





**ముదిగొండ ప్రభాతవార్త:** ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ విందుకు మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. గ్రామానికి చెందిన తేజవత్ అనిల్ కుమార్ ఏర్పాటుచేసిన ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్న లింగాల కమల్ రాజు, ముస్లిం సోదరులకు మిఠాయిలు తినిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఇటీవల ప్రమాదానికి ముగ్గురైన దేవరకొండ సత్తిబాబును పరామర్శించారు. రంజాన్ పండుగ యొక్క సారాంశం పరస్పర ప్రేమ, సౌహార్దం, సహకారం అని పేర్కొన్నారు. భారతదేశంలో కులమత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ డివిజన్లో వడగండ్ల వాన

**మధిర మార్చి 18 ప్రభాతవార్త:**



మధిర సబ్ డివిజన్ పరిధిలోని ఎరుపాలెం మధిర బోనకల్ మండలాల్లో బుధవారం సాయంత్రం వడగండ్ల వాన కురిసింది. ఒకసారి గా మేఘావృతమైన వాతావరణం ఈదురుగాలులతో ప్రారంభమై ఓ మోస్తారు గోలీల సైజులో వడగల్లు తో వర్షం పడింది. వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికల కు అనుగుణంగా మధిర సరిహద్దు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పరిధిలో కృష్ణనది బేసిన్ పరిధిలో వర్షం కురిసినట్లు తెలుస్తోంది. కృష్ణ జిల్లా ఎన్టీఆర్ జిల్లాల పరిధిలో భారీ ఎత్తున వడగండ్లతో వర్షం కురవడం ఆ ప్రభావం మధిర సబ్ డివిజన్ తో పాటు వైరా పరిధిలో కూడా వడగళ్లతో కూడిన వర్షం పడింది. ఈ వర్షం వలన ఎటువంటి పంట నష్టాలు జరిగినట్లు తెలియ రాలేదు. బుధవారం ఉదయం నుండి సబ్ డివిజన్లో వాతావరణం చల్లగా మేఘవృతంగా ఉండగా సాయంత్రం వర్షం కురవడం, అది కూడా కొద్ది సమయమే వర్షం కురవడంతో ఎటువంటి పంట నష్టాలు జరగలేదని పలువురు రైతులు వెల్లడించారు. కాగా ఐసుగడ్డలతో కూడిన వర్షం కురవడం తో రోడ్లపై వెళ్లే వాహనదారులు కొంత ఇబ్బంది పడ్డారు. వాతావరణం చల్లబడింది.

## స్థానిక షైన్ హై స్కూల్‌లో ముందస్తు ఉగాది వేడుక

బోనకల్, ప్రభాతవార్త :



స్థానిక షైన్ హై స్కూల్ లో బుధవారం ముందస్తు ఉగాదివేడుకలు చాలా ఘనంగా జరిగాయి... షడ్ రుచులతో ఉగాది పచ్చడి తయారుచేసి విద్యార్థులకు అందించారు...ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ మన తెలుగు వారు జరుపుకునే పండుగలలో ఉగాది చాలా విశిష్టం అయినది అని, పండుగ గొప్పదనాన్ని వివరించారు..తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మరియు భోదనేతర సిబ్బందికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు... ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...

## పారిశుద్ధ్య కార్మికులకు రంజాన్ తోఫా పంపిణీ

**మధిర మార్చి 18 ప్రభాతవార్త:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని



తెలంగాణ ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో మధిర మున్సిపాలిటీ లో విధులు నిర్వహిస్తున్న 130 మంది పారిశుధ్య కార్మికులకు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. బుధవారం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్పర్సన్ సామినేని సుజాత వైస్ చైర్పర్సన్ కోనాధని కుమార్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోలానా షేక్ ముజాహిద్ ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ కౌన్సిలర్ షేక్ రసీదున్ సంఘం పట్టణ అధ్యక్షులు సయ్యద్ రషీద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాల పరిరక్షణలో పట్టణంలో రోజు విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అనిర్వచనియమైందని అన్నారు. వారికి తమ వంతు బాధ్యతగా చిరు పండుగ బహుమానాన్ని అందించడం ఆనందంగా ఉందని సంఘం బాధ్యులు అన్నారు.

## ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 18:** ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద అర్హులైన మహిళా లబ్దిదారులకు మంజూరైన ఉచిత గ్యాస్ సిలిండర్లను బిజెపి మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని సురారం, వినోబానగర్, జూలూరుపాడు, గుండెపుడి, బేతాళపాడు, కాకర్ల, కొమ్ముగూడెం, నర్సాపురం గ్రామాల్లోని నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. అర్హులైన పేద మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రామారావు, భూక్య శ్రీను, యువ మోర్చా అధ్యక్షుడు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ప్రగతి పథంలో ముందడుగు

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం మార్చి 18, ప్రభాత వార్త:**



గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అనేక విభాగాలు, రంగాలలో మహిళలు రాణిస్తూ ఖమ్మం జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ఉగాది పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలి

- శ్రీ పరాభవనామ సంవత్సరం పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి
- పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, మార్చి 18 ప్రభాతవార్త:** ఉగాది పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. బుధవారం ఆయన భద్రాద్రి జిల్లా ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి పులకించే ఈ వసంత కాలంలో ప్రారంభమయ్యే శ్రీ పరాభవనామ సంవత్సరంఖి రాష్ట్ర ప్రజలందరికీ పాడిపంటలతో పాటు సుఖసంతోషాలను అందించాలని కోరారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని నేర్పుతుందని, అదే స్ఫూర్తితో నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా తాను నిరంతరం శ్రమిస్తానని, తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా పండుగను జరుపుకోవాలని సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు ఆయన వివరించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## కార్పొరేట్ కార్యాలయములో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం



**కొత్తగూడెం, మార్చి 18 ప్రభాతవార్త:** సింగరేణి ప్రధాన కార్యాలయములోని జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం ఛాంబర్లో ఈ రోజు తేదీ 18.03.2026 న, సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియా పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సమస్యల గురించి జిఎం(పర్సనల్), ఐఆర్ పిఎం కవితా నాయుడు అధ్యక్షతన ప్రాతినిధ్య కార్మిక సంఘం (ఐఎన్‌టియూసి) నాయకులతో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. మెయిన్ వర్క్‌షాప్‌లో మురుగునీటి వ్యవస్థ యొక్క మరమ్మత్తు లను నిర్వహించి నీరు నిలవ కుండా చేసి, పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, సెంట్రల్ వర్క్‌షాప్ లోపల క్వాలిటీ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ షెడ్ నుండి గేట్ వరకు అంతర్గత రహదారి నిర్మాణం చేపట్టాలని, కొత్తగా నిర్మించిన ఎంసీ క్వార్టర్ల కేటాయింపు ప్రక్రియలో "ఇల్లు కోల్పోయిన వారికి" (ప్రాజెక్టు వల్ల స్థానభ్రంశం చెందిన వారికి) ప్రాధాన్యత ఇవ్వాలని విన్నవించారు. ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూసేందుకు, కొన్ని క్వార్టర్లను గ్రేడ్ వారీ సీనియారిటీకి బదులుగా సర్వీస్ వారీ సీనియారిటీ ఆధారంగా కేటాయించాలని, కోతుల బెడద కారణంగా ఎంసీ, ఎండీ క్వార్టర్ల నివాసితులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని, తక్షణ నివారణ చర్యలు (వలలు వేయడం, బోనులతో పట్టుకోవడం లేదా అటవీ శాఖ సమన్వయం) చేపట్టాలని కోరారు. పైన పేర్కొన్న పది అంశాలపై సుధీర్ఘముగా సమీక్షి ంచి సంస్థ పరిధిలో ఉన్న మేరకు వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని జిఎం(పర్సనల్), ఐఆర్,పిఎం వెల్ఫేర్ శ్రీమతి కవితా నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిఎం(పర్సనల్), ఐఆర్ పిఎం కవితా నాయుడు, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, ఏసిఎంఓ ఎం.ఉష, ఏజిఎం(ఐఈ) సిహెచ్.వెంకయ్య, ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, ఏజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావు, ఎస్ఈ (సివిల్) రాజేంద్ర ప్రసాద్, ఎస్ఈ(సేఫ్టీ) ఎం.నరేందర్, జూనియర్ ఇన్స్పెక్టర్ డి.నారాయణ రెడ్డి, ఐఎన్‌టియూసి కార్పొరేట్ ప్రతినిధులు సంజయ్, లలిత లక్ష్మి, ఇతర సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## పండుగల వేళ ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలి

- మసీదులు, దేవాలయాల వద్ద పారిశుద్ధం మెరుగుపర్చాలి
- ప్రార్థనా స్థలాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి
- ప్రధాన కేంద్రాల్లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఉండాలి
- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, మార్చి 18 ప్రభాతవార్త:** ఉగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకుని నియోజకవర్గ పరిధిలోని దేవాలయాలు, మసీదులు, ఈద్గాల వద్ద పారిశుద్ధ్య పనులను మెరుగుపర్చాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న ఆయన బుధవారం ఫోన్ ద్వారా కార్పొరేషన్, పంచాయతీ రాజ్, విద్యుత్, పోలీసు శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పండుగ రోజుల్లో భక్తులకు, ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రార్థనా స్థలాల వద్ద ప్రత్యేక విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. వేసవి ఎండల దృష్ట్యా తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను కోరారు. పండుగ వేళల్లో రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. నియోజకవర్గ ప్రజలందరూ పండుగలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ఈ మేరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.

## మహిళల సాధికారత కోసం అందరు కృషి చేయాలి

- పురుషులతో సమానంగా రాణించే మహిళలు సమిష్టిగా కృషిచేయాలి
- మహిళపై లింగవివక్ష చూపుతున్న క్షిణ సంస్కృతిని పారతోలుదాం
- సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా
- గౌతంపూర్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం, మార్చి 18 ప్రభాతవార్త:** మహిళలు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాణించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ప్రగతి గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో గౌతంపూర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో మహిళలకు మరింత గౌరవం పెరగాలని, మహిళల పట్ల వివక్షను రూపుమాపాలని, మహిళపై లింగవివక్ష చూపుతున్న క్షిణ సంస్కృతిని పారదోలెందుకు కలిసికట్టుగా పోరాడి మహిళల సాధికారతకు సహకరించాలన్నారు. ఏడు సార్లు లోక్‌సభ సభ్యురాలిగా గెలుపొందిన గీతా చటర్జీ లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు రెండింటిలోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కోసం చేసిన పోరాటం స్ఫూర్తితో చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించినప్పుడే వివక్ష రూపుమాపబడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. విఓఎ పద్మ, రత్నకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జునరావు, గౌతం పూర్ సర్పంచ్ కళ్యాణి, విద్యానగర్ సర్పంచ్ భూక్యా శాంతి, వసుంధర సుమంగళి షాపింగ్ మాల్ తాటిపల్లి శంకర్ బాబు దంపతులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, విద్యానగర్ ఎస్ కెటి జ్యుయలరీ దోసపాటి క్రాంతి, డాక్టర్స్ సాగారిక, నేహా తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ విద్యార్థులకు రైతు సదస్సు కిసాన్ మేళా



**కొత్తగూడెం టౌన్, మార్చి 18 ప్రభాతవార్త:** స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రైతు సదస్సు కిసాన్ మేళా అనే కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యాలయం నుంచి విస్తరణ సంచాలకులు డాక్టర్ యాకాద్రి పాల్గొని రైతులు కెవికె అందిస్తున్న సేవలను సద్వినియోగం పరుచుకొని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని, తద్వారా రైతులు అభివృద్ధి పథంలో నడవాలని సూచించారు. అలాగే రైతులు మట్టి పరీక్ష చేయించుకుని ప్రధాని గుణంగా ఎరువులు వాడాలని అన్నారు. వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట నుంచి విచ్చేసిన అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్ పాల్గొని... రైతులను ఉద్దేశించి మన ప్రాంతానికి అనుకూలంగా పంట పంటలను పండించుకోవాలని, ఇక్కడ పండిస్తున్న పంటలలో రైతులు ప్రధానంగా ఎదుర్కొంటున్న చీడపీడల సమస్యల గురించి మరియు పార్టీ యొక్క యజమాని పద్ధతుల గురించి వివరించడం జరిగినది. త్రీ ఇంక్లైన్ గ్రామ సర్పంచ్ ప్రవళిక మాట్లాడుతూ... కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ భరత్ మాట్లాడుతూ... రైతులకు శాస్త్రవేత్తల యొక్క సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని రైతులకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా స్థాయి వెటర్నరీ అధికారి, ఫిషరీ అధికారి వారు అందిస్తున్న స్కీం ల గురించి రైతులకు వివరించడం జరిగినది. అలాగే కొత్తగూడెం టాక్స్ చైర్మన్ మండే హనుమంతరావు పాల్గొని వారి సందేశాన్ని రైతులకు, అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యుదయ రైతులు వారి అభిప్రాయాలను సభాముఖంగా తెలియపరిచారు. చాలామంది ఒత్సాహకులు స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల నుంచి సీనియర్ ప్రొఫెసర్ నాగాంజలి, శిరీష పాల్గొని వారి సందేశాన్ని రైతులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ శరత్చంద్ర, ఉద్యాన శాస్త్రవేత్త బి శివ పాల్గొన్నారు.

## సామాన్యుల జీవితాల్లో ఉగాది కొత్త వెలుగులు నింపాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం టౌన్, మార్చి 18 ప్రభాతవార్త:** వచ్చే నూతన వసంతం సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రకృతిలో వచ్చే మార్పుల వలె సామాజిక వ్యవస్థలో కూడా సానుకూల మార్పులు రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఆకాంక్షించారు. ఉగాది పండుగను పురస్కరించుకుని బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని నేర్పుతాయని, అదే స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలుగు జాతి గొప్ప సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని, పండుగలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా సోదరభావాన్ని పెంపొందించేవిగా ఉండాలన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆశిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18:**

మణుగూరు ఏరియా ప్రభుత్వ అస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం ప్రజా పాలన హెల్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మణుగూరు లోని మహాత్మ జ్యోతిబా పూలే, ఏ హెచ్ఎస్ గర్ల్స్ మణుగూరు పాఠశాలల నందు హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ఈ క్యాంప్ లో దంత, కంటి, జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 325 మంది విద్యార్థులకు కంటి, దంత, జనరల్ వైద్య సేవలు అందజేసినట్లు, ఈ వైద్య శిబిరంలో 27 మంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు నిర్ధారించినట్లు, 15 మంది విద్యార్థులు దంత సమస్యలతో బాధపడుతున్నట్టు నిర్ధారించినట్లు వైద్య లు తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సునీల్, డాక్టర్ గౌరీప్రసాద్, నేత్ర వైద్యాధికారి జి సంజీవరావు, ఆర్



పి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ సాయి, ఏ జి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ జి అనిత, నర్సింగ్ ఆఫీసర్ జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొనినారు.

## ఎక్స్ లెంట్‌లో ఉగాది సంబురాలు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18:**

మణుగూరు పట్టణం లోని ఎక్స్ లెంట్ స్కూల్ నందు బుధవారం ముందస్తు ఉగాది పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.డి. ఖాదర్, చైర్మన్ యూసఫ్ ,డైరెక్టర్ యాకుబ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాదిని సంతోషంగా జరుపుకోవాలని ఈ పండుగ చైత్ర శుక్ల పాడ్యమి నాడు వస్తుందని ఈ పవిత్ర దినాన కొత్త పనులు ప్రారంభించు కోవడం జరుగుతుందన్నారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని సేవించడం జరుగుతుందన్నారు. అదేవిదంగా పంచాంగ శ్రవణం కూడా పాటిస్తారని అన్నారు. ప్రతిఒక్కరు ఈ కొత్త సంవత్సంలో



సుఖసంతోషాలతో, ఆయురారోగ్యలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా ప్రభుత్వ అస్పత్రిలో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18:**

మణుగూరు పీహెచ్ సీ ప్రభుత్వ ఏరియా వైద్యాధికారి డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో బుధవారం మణుగూరు ఏరియా ప్రభుత్వం అస్పత్రి లో నిర్వహించిన హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు.. ఈ సందర్భంగా హెచ్ పీ వీ వ్యాక్సిన్ తీసుకున్న బాలికలకు, అర్హులైన విద్యార్థులకు హెచ్ పీ వీ వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ గర్భాశయ ముఖ కేన్సర్ (సర్వాకల్ కాన్సర్ ) నుంచి రక్షణ పొందేందుకు హెచ్ పీ వీ వ్యాక్సిన్ చాలా ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా 1415 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. ఈ వ్యాక్సిన్ ద్వారా భవిష్యత్తులో ప్రాణాపాయం కలిగించే వ్యాధులను నివారించవచ్చని అన్నారు. అనంతరం శివలింగాపురం లోని చిల్డ్రెన్స్ హోమ్



స్కూల్‌ను సందర్శించి అక్కడ ఉన్న పిల్లలందరికీ పూర్తి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన చికిత్స అందించారు. ఈ సందర్భంగా పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత, శుభ్రత యొక్క ప్రాముఖ్యత, చేతులు సబ్బుతో కడుక్కోవడం వంటి అంశాలపై ప్రాక్టికల్ డెమోతో అవగాహన కల్పించారు. అలాగే సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీలలో అభివృద్ధి పనులు ముమ్మరం

**పినపాక, ప్రభాతవార్త మార్చి 18:**

మండల వ్యాప్తంగా ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో మంజూరైన పలు అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నిర్మాణంలో పనులను ఈసీ వీరభద్ర స్వామి, స్థానిక సర్పంచ్ లతో కలిసి పరిశీలించారు. పొట్లపల్లి పంచాయతీ పరిధిలోని గడ్డిగూడెం, పొట్లపల్లి, ఉల్వచలక పాఠశాలలను అధికారులతో కలిసి సర్పంచ్ మద్దెల సమ్మయ్య పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులు సమీక్షి ంచారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోలేం కళ్యాణి, పంచాయతీ కార్యదర్శి సందీప్ ,ఫీల్డ్ అసిస్టెంట్ చర్ప రవీందర్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.






## పది పరీక్ష కేంద్రాలను సందర్శించి డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18:**



మణుగూరు మండలం లోని పది పరీక్ష కేంద్రాలను బుధవారం మణుగూరు డీ ఎస్పీ వంగా రవీంద్రారెడ్డి సందర్శించి పరిశీలించారు. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు పరీక్ష గదుల్లో ఏర్పాటుచేసిన వసతులతో పాటు, త్రాగునీటి సౌకర్యాన్ని పరిశీలించారు. పరీక్ష జరిగే సమయంలో ఎటువంటి అల్లర్లు, అవాంవచనీయ ఘటనలు జరగకుండా పకడ్బంధీ చర్యలు చేపట్టాలని, బయటి వ్యక్తులు అనుమతి లేకుండా లోపలికి రాకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ పాటి నాగబాబు పాల్గొన్నారు.

## నవోదయ ఎంట్రన్స్ సత్తా చాటిన ఎక్స్ లెంట్ భాషా హై విద్యార్థిని

**పినపాక, ప్రభాతవార్త మార్చి 18:**



నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో ఎక్స్ లెంట్ భాషా హై స్కూల్ విద్యార్థిని శేరు వేదాన్సిక ప్రతిభ కనబరచి 17వ ర్యాంకును సొంతం చేసుకొని ఆరవ తరగతికి సీటు సాధించారని ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ తెలిపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా నవోదయ సీటు సాధించినందుకు విద్యార్థినికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందిస్తూ సత్కరించారు. ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సాధారణ విద్యార్థులకు ఎంట్రన్స్ పరీక్షలలో సత్తా చాటేలా నాణ్యమైన విద్యను తాము అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యా సంస్థల డైరెక్టర్లు ఖాదర్ షరీఫ్, యాకూబ్ షరీఫ్, ముక్కు నరసారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నవోదయ పరీక్ష ఫలితాల్లో మండలం విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

**పినపాక, ప్రభాతవార్త, మార్చి 18:**





ప్రభుత్వం విడుదల చేసిన నవోదయ పరీక్ష ఫలితాల్లో పినపాక మండలనికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండల కేంద్రానికి చెందిన గనగాని ప్రవీణ్ స్రవంతి దంపతుల కుమారుడు గనగాని జస్వంత్ గౌడ్ అనే విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు, ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన బుయ్యవరపు భాస్కర సూరి రమ్య దంపతుల కుమారుడు బుయ్యవరపు దేవి శ్రీ చరణ్ పట్టుదలతో చదివి నవోదయ ఎంట్రన్స్ లో సత్తా చాటి సీటు సాధించాడు. ఇదే మండలంలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పట్టుదలతో చదివి వేలాదిమంది పోటీపడిన ప్రవేశ పరీక్షలో సీటు సాధించారు. నవోదయ సీటు సాధించిన విద్యార్థులను, వారి తల్లితండ్రులను పాఠశాలల ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యార్థులు విద్య, క్రమశిక్షణతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

**- నోడల్ అధికారి, శిశు వైద్య నిపుణులు**

**డాక్టర్ వీరబాబు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 18:**



విద్యార్థులు విద్య, క్రమశిక్షణతో పాటు ఆరోగ్యవంతగా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని "ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక" ప్రత్యేక కార్యక్రమం వైద్య శిబిరాల నోడల్ అధికారి, శిశు వైద్య నిపుణులు డాక్టర్ వీరబాబు కోరారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) ఆసుపత్రులచే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో 99 రోజుల ఆరోగ్య శిబిరాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలకు నోడల్ అధికారిగా ప్రభుత్వ శిశు వైద్య నిపుణులు డాక్టర్ వీరబాబు వ్యవహరిస్తున్నారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని పడమట నరసాపురం గ్రామంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, జూలూరుపాడులోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఆశ్రమ పాఠశాలలోని 421 మంది, కస్తూరిబా పాఠశాలలోని 180 మంది మంది మొత్తం 601 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్తహీనత పరీక్ష, మరియు టీకాలు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మందులను అందజేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక ఆరోగ్యం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఒత్తిడి నిర్వహణపై ఈ సందర్భంగా వైద్యులు పిల్లలకు వివరించారు.

# రంజాన్ తోఫా పంపిణీ చేసిన తహసీల్దార్ ఖాసీం



**గుండాల, మార్చి 18 ప్రభాతవార్త:**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని గుండాల మండల కేంద్రంలో బుధవారం పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఖాసీం పాల్గొని అర్హులైన కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఖాసీం మాట్లాడుతూ రంజాన్ మాసం అనేది దానం, సహనం, పరస్పర సహకారం వంటి విలువలను పెంపొందించే పవిత్ర కాలమని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు కూడా ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని ప్రభుత్వం ఈ తోఫాలను అందజేస్తుందని పేర్కొన్నారు. రంజాన్ పండుగను అందరూ శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. లబ్దిదారులు ప్రభుత్వం అందించిన సహాయంపై ఆనందం వ్యక్తం చేస్తూ తహసీల్దార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగు సంవత్సరాది "పరాభవ"కు ఘన స్వాగతం!

**- విశ్వావసుకి వీడ్కోలు.. చైత్ర శుద్ధ పాడ్యమితో నూతన శకం ఆరంభం**

**- "రాజు" గురుడుగా రాబోతున్న శుభ సంవత్సరం**

**- భయపడొద్దు, ఇది విజయాల కాలం!**



**ఇల్లందు, మార్చి 18 ప్రభాతవార్త:**
తెలుగు రాష్ట్రాల్లో కొత్త వెలుగులు నింపే అతి ప్రాచీన పండుగ ఖిఉగాదిఖి వచ్చేసింది. రేపు (మార్చి 19) చైత్ర శుద్ధ పాడ్యమి నాడు తెలుగువారు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో తమ నూతన సంవత్సరాదిని జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా మద్దోజు అశోక చార్యులు ఉగాది విశిష్టతను మరియు శ్రీ పరాభవఖి నామ సంవత్సర ప్రాశస్త్యాన్ని ప్రత్యేకంగా వివరించారు.

**- ఉగాది ఎందుకు ప్రత్యేకం?**



**సృష్టికి మూలం:** బ్రహ్మాండ పురాణం ప్రకారం, విష్ణుమూర్తి నాభికమలం నుండి ఉద్భవించిన బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించిన పవిత్ర దినం ఇదే. అందుకే దీనిని "యుగాది" లేదా "ఉగాది" అంటారు.

**శ్రీరాముని విజయ ప్రస్థానం:** రావణ సంహారం అనంతరం శ్రీరాముడు లంక నుంచి అయోధ్యకు తిరుగు ప్రయాణమైన రోజని వాల్మీకి రామాయణం స్పష్టం చేస్తోంది.

**గురు పాలన శుభ సూచకం:** ఈ ఏడాది ఉగాది గురువారం నాడు రావడం విశేషం. దేవగురువు బృహస్పతి ఈ ఏడు "రాజు"గా వ్యవహరించనున్నారు. గురుడు ధన, గౌరవ కారకుడు కావున, లోకానికి సకల శుభాలు కలుగుతాయి.

**- షడ్రుచుల సందేశం - పంచాంగ శ్రవణ భాగ్యం**

అంశం విశిష్టత ఉగాది పచ్చడి తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదుల కలయిక జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశం. పంచాంగ శ్రవణం ఉగాది నాడు పంచాంగం వినడం వల్ల విశేషమైన పుణ్యం లభిస్తుంది. రాబోయే కాలంలోని ఆదాయ, వ్యయాల గురించి అవగాహన కలుగుతుంది. చైత్ర మాస వైభవం ఈ నెలలోనే శ్రీరామనవమి (సీతారామ కళ్యాణం) మరియు హనుమత్ విజయోత్సవం వంటి పవిత్ర పర్వదినాలు రానున్నాయి. "పరాభవ" అంటే భయపడకండి! 60 ఏళ్ల కాలచక్రంలో 40వ సంవత్సరం "పరాభవ". పేరులో పరాభవం ఉన్నప్పటికీ, గురుడు రాజుగా ఉండటం వల్ల ప్రజలకు సుఖశాంతులు చేకూరుతాయి. నిశ్చలమైన మనసుతో భగవంతుడిని ప్రార్థించి కొత్త ఏడాదిలోకి అడుగుపెడదాం.

**- మద్దోజు అశోక చార్యులు**

భారతీయ సంస్కృతికి నిలువుటద్దం!తెలుగు ప్రజలందరూ పాత చేదు జ్ఞాపకాలను మరిచి, కొత్త ఆశలతో "శ్రీ పరాభవ" నామ సంవత్సరానికి స్వాగతం పలకడానికి సిద్ధమయ్యారు. ఈ ఉగాది ప్రతి ఇంటా సిరిసంపదలను నింపాలని ఆకాంక్షి ద్దాం.మీ అందరికీ ఉగాది శుభాకాంక్షలు.

# నవోదయ ఫలితాలలో మెరిసిన విద్యార్థులు

**- మురిసిన తల్లిదండ్రులు**

**టేకులపల్లి మార్చి 18 ప్రభాతవార్త :**
టేకులపల్లి మండల వ్యాప్తంగా నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో మెరిసిన గిరిజన విద్యార్థులు మంగలి తండా గ్రామానికి చెందిన పాల్తియా తనుష్ త్రిలోచన్ తండ్రి బాలాజీ ఎంపీపీఎస్ స్కూల్ మంగళ తండా విద్యార్థి 92.50 మార్కులతో అశ్వాపురంలో నూతనంగా ఏర్పాటు అయిన నవోదయ లో స్కూల్లో సీట్ పొందారు వారి స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ అభినందించారు.

**మరో విద్యార్థి:** బానోతు జాశ్రీత తండ్రి నాగేశ్వరావు దాసు తండా గ్రామం మండల కేంద్రంలోని గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువుతున్నారు జాశ్రిత నవోదయ సీటు సాధించడంతో తల్లితండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కార్మల్ మాత ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిచింతమల్ల సహరాష్ తండ్రి రాజు గ్రామము సులానగర్ నవోదయ ప్రవేశ పరీక్షలలో సత్తా చాటి సీటు సాధించడంలో వారి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తపరుస్తున్నారు.

గుగులోతు అఖిలేష్ తండ్రి శంకర్ ఆరవ తరగతి నవోదయ ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి సీటు సాధించారు అని వారి తండ్రి గుగులోత్ శంకర్ ఆనంద వ్యక్తం చేశారు.












ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# టేకులపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ - అంకిత్

**టేకులపల్లి మార్చి 18 ప్రభాతవార్త :**
టేకులపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత స్థాయిలో ఆకస్మిక పర్యటనలు నిర్వహించారు ఈ పర్యటనలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలు కోయగూడెం ఆశ్రమ పాఠశాల సులానగర్ వైద్య ఆరోగ్య కేంద్రం లో పర్యటించి ఆకస్మికంగా పలు తనిఖీలు చేశారు పోయడం ఆశ్రమ పాఠశాలలో 8, 9, తరగతుల విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలపై సంబంధిత ఉపాధ్యాయులు నుండి వివరాలు తెలుసుకున్నారు పరీక్ష కేంద్రంలో పర్యటించి విద్యార్థుల హాజరు శాతాన్ని కలెక్టర్ అంకిత్ తెలుసుకున్నారు.

# కుల మతాలకు ప్రతీక రంజాన్

**ఇల్లందు అర్బన్, మార్చి 18, ప్రభాతవార్త :**



కుల మతాలకు ప్రతీక రంజాన్ అని ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు కౌన్సిలర్ కోర్లపాటి శివ కిరణ్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు చైర్ పర్సన్ హాజరై ముస్లింలకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులు సంతోషంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. 22వ వార్డు కౌన్సిలర్ కోర్లపాటి శివ కిరణ్ ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్, 22వ వార్డు కౌన్సిలర్ లను ముస్లిం మత పెద్దలు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మహమ్మద్ జాఫర్, చేనిగారపు శృతి, సైదుమియా, కాంగ్రెస్ పార్టీ నాయకులు దళితరత్న మేకల శ్యామ్, రత్తారపు మల్లీశ్వరి, సుమిత్ర బాబి, చనుమల రామకృష్ణ, చంటి, నెలమర్రి నాగరాజు, కొండపల్లి సంపత్, సంతు, క్రాంతి, కమల్, ఆవునురు గణేష్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం కులస్తులు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ - టేకులపల్లి సర్పంచ్ బోడ బాలునాయక్

**టేకులపల్లి మార్చి 18 ప్రభాతవార్త:**
టేకులపల్లి మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం సోదరులకు అతి పవిత్రంగా భావించే రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు పాల్గొన్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్ బిఆర్ఎస్ నాయకుడు లక్కినేని సురేందర్ రావు, భూక్య దల్ సింగ్ నాయక్, వరప్రసాద్ సర్పంచ్ నాకా నాయక్, లక్ష్మ నాయక్, రామ, లాలు నాయక్, ఆమెడ రేణుక, తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికుల సమస్యలపై ఎంపిడిఓకు వినతి

**దమ్మపేట, మార్చి 18 (ప్రభాతవార్త):**
బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపిడిఓ రవీంద్రరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ గతంలో కూడా పంచాయతీ కార్మికులకు గ్రామ



పంచాయతీ నిధుల నుండే వేతనాలు కేటాయించేవారని పంచాయతీలో నిధులు సరిపోని పరిస్థితిలో కార్మికుల జీతాలు ఆపే పరిస్థితి ఉందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని కార్మికుల వ్యక్తిగత ఖాతాలకు జమ చేస్తామని అందుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు మరలా గ్రామ పంచాయతీల ద్వారానే వేతనాలు తీసుకోవాలని మెమో జారీ చేయటం దురదృష్టకరమైన విషయం అని అన్నారు. ఎండల తీవ్ర త దృష్ట్యా కార్మికులకు ఒక్క పూట పని కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మురహరి రఘు, రామకృష్ణ, మల్లేశ్వరి, విజయలక్ష్మి ద్ర, భవాని, యశోద పాల్గొన్నారు

## పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన సిఐ

**దమ్మపేట, మార్చి 18 (ప్రభాతవార్త):**
దమ్మపేటలో 10వ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలను అశ్వారావుపేట సిఐ



నాగరాజు బుధవారం పర్యవేక్షి ంచారు. దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ట్రైబెల్ వెల్ఫేర్, మండలంలోని నాగుపల్లి, అంకంపాలెం, పెద్ద గొల్లగూడెం పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఆయన అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎసఐ సాయి కిషోర్ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 18 (ప్రభాతవార్త):**
అశ్వారావుపేట జామియా మసీదులో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి బుధవారం ఉపవాస విందు స్వీకరించారు. ముందుగా ఆయన్ను ముస్లిం సదర్ వలిపాషా, కమిటీ సభ్యులు శాలువ కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం పరస్పర సహనం, ప్రేమ, సేవా భావాలకు ప్రతీక అని పేర్కొన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయానికి ముస్లింలు ఎంతో సహకరించారని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు తుమ్మ రాంబాబు, జూపల్లి ప్రమోద్, షేక్ ఫకీర్ నండ రమేష్, ముస్లిం పెద్దలు, సోదరులు పాల్గొన్నారు.



## నవోదయ సీటు సాధించిన వగ్గెల సనవీ పల్లవ్

**అశ్వారావుపేట రూరల్, మార్చి 18 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని మామిళ్లవారిగూడెం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని వగ్గెల సనవీ పల్లవ్ నవోదయ సీటు సాధించింది. ఇటీవల నిర్వహించిన నవోదయ విద్యాలయ సమితి 6వతరగతి అర్హత పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి పాతేరు నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశం పొందింది. మామిళ్లవారిగూడెంకు చెందిన వగ్గెల నవరత్నరాజు!!విజయలక్ష్మి ్ర దంపతుల కుమార్తె అయిన సనవీ పల్లవ్ నవోదయ అర్హత పరీక్షలో 100కి 91 మార్కులతో 23వ ర్యాంకును సాధించింది. నవోదయకు అర్హత పొందిన విద్యార్థిని భవిష్యత్‌లో ఉన్నతమైన స్థాయికి వెళ్ళాలని, మరింత ఉన్నతంగా ఎదగాలని పలువురు ఆకాంక్షి ంచారు.



## సమస్యల పరిష్కారానికి గ్రామసభ దోహదపడాలి ఎంపిడిఓ

**తల్లాడ, మార్చి 18, (ప్రభాతవార్త**
గ్రామ సభలు ప్రజల సమస్యల పరిష్కారానికి వేదిక కావాలని తల్లాడ ఎంపిడిఓ ఏ. శ్రీధర్‌రాజు అన్నారు. బుధవారం తల్లాడ గ్రామ పంచాయితీ గ్రామసభ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమస్యలు గ్రామపంచాయితీల సమావేశంలో పాలకవర్గం దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని, సాధారణ పౌరులు కూడా తమ సమస్యలను పాలకవర్గం ముందు సంబంధిత అధికారుల ముందు వెల్లడిస్తే వెంటనే పరిష్కారం కాకపోయినా అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టిలో సమస్య ఉంటుందని గుర్తు చేశారు.



ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు మాట్లాడుతూ సర్పంచ్‌గా ఎన్నికయ్యాక ఎన్నో ఏళ్ళ నుండి పేరుకుపోయిన డ్రైన్లలో పూడిక తొలగించడంతో పాటు రింగ్ రోడ్డు సెంటర్లో నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చూపడం జరిగిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, పంచా యితీ కార్యదర్శి ఎన్ఎయుఎంవి. కృష్ణారావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో నల్లా ప్రారంభం

**తల్లాడ, మార్చి 18, (ప్రభాతవార్త**
తల్లాడ మేజర్ పంచాయితీలోని నల్లాను సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి సమక్షంలో వార్డు సభ్యులు వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి ప్రారంభించారు. తల్లాడ పంచాయితీ శివారు నారాయణ పురంలోని ముస్లిం కాలనీలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పైప్‌లైన్ ద్వారా తాగునీటి పథకాలకు రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కమల్, మూకర దోనేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రావెల్ రోడ్ ఏర్పాటు

**తల్లాడ, మార్చి 18, (ప్రభాతవార్త**
మండల పరిధిలోని నూతనకల్ గ్రామపంచాయితీ నందు పొలాలకు వెళ్ళే రోడ్డు సరిగ్గా లేనందున రైతులకు ఇబ్బందులు లేకుండా చేయుటకు ఉపాధి హామీ పథకం నుండి రైతు వేదిక నుండి స్మశాన వాటిక వరకు గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్‌రాజు, సర్పంచ్ తేళ్ళపుట్ల శ్రీదేవి, ఉప సర్పంచ్, పంచాయితీ సెక్రటరీ, ఉపాధి హామీ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






## హోటళ్లపై సివిల్ సప్లై అధికారుల ఆకస్మిక దాడులు

### నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు

**దమ్మపేట, మార్చి 18 (ప్రభాతవార్త):**
దమ్మపేటలో సివిల్ సప్లై అధికారులు పలు హటళ్ళపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఇతర వ్యాపార సముదాయాల్లో గృహోపయోగ (డొమెస్టిక్) గ్యాస్ సిలిండ



ర్లను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారనే పక్కా సమాచారంతో అధికారులు పలు హోటళ్లపై దాడులు జరిపి అక్రమంగా వాడుతున్న 36 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను అధికారులు గుర్తించి సీజ్ చేశారు. ప్రభుత్వం సామాన్యులకు అందించే గృహోపయోగ సిలిండర్లను ఇలా యథేచ్ఛగా వ్యాపారాలకు వాడుతుండటం, దీని వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుండటంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సివిల్ సప్లై అధికారులు మాట్లాడుతూ కమర్షియల్ అవసరాలకు డొమెస్టిక్ సిలిండర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టుబడిన సిలిండర్లకు సంబంధించి, నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై నిత్యావసర వస్తువుల చట్టం, సెక్షన్ 6ఏ కింద కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

## చిలకలగండి జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**అశ్వారావుపేట రూరల్, మార్చి 18 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు మెచ్చా జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మెచ్చాను ఆలయ కమిటీ వారు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జుజ్జూరి వెంకన్నబాబు, మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, కాసాని చంద్ర మోహన్, మోహన్ రెడ్డి, భూక్య ప్రసాద్, సత్యవరపు సంపూర్ణ, వేదాంతపురం మాజీ సర్పంచ్ సోమిని ప్రసాద్, తాటి ప్రదీప్, నారం రాజశేఖర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

**మావుళ్ళమ్మ అలంకరణలో అమ్మవారు:**
మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి వార్షిక జాతర మీజాతిత్స వాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. జాతర నేపథ్యంలో అమ్మవారు 2వ రోజైన బుధవారం భక్తులకు మావుళ్ళమ్మ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కాగా పలువురు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.





## ముస్తాబైన కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయం

**నేడు జాతర మహోత్సవాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

**భారీగా తరలివచ్చి విజయవంతం చేయండి**

**మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, సర్పంచ్ ఇట్ట శ్రీనివాసరావు**

*కామేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయం ముస్తాబు అయింది.దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యం లో ఉగాది పండుగను పురస్కరించుకొని జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని అన్ని రంగాల్లో ముస్తాబు చే శారు.విద్యుత్ వెలుగుల్లో విరజిల్లుతూ



భక్తులు,గ్రామస్తులను ఆకట్టుకుంటుంది. గురువారం ఉదయం 9 గంటలకు అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాన్నిఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,తెలం గాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి భక్తులు, గ్రామస్తు లు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో లాంఛ నంగా ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, కొత్త లింగాల సర్పంచ్ ఇట్ట శ్రీనివాసరావు బుధవారం తెలిపారు.భక్తులు,గ్రామస్తు లు, ప్రజా ప్రతినిధులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అనుబంధ సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర మహోత్సవ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, పూజారి బాచి మంచి పుల్లాయ శర్మ, గ్రామ పెద్దలు ఎడ్లపల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి

**వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్**

*వైరా టౌన్ మార్చి 18 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వ వివిధ శాఖల నిర్వహిస్తున్న కార్యక్రమాలను వైరా మున్సిపాలిటీలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల.సంతోష్ ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులతో ఆయన వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి అగ్రహారం 7,8 వార్డుల నందు ఉన్న హరిజన మరియు హిందు 3 వైకుంఠ దామాలకు కరెంటు సౌకర్యం కోసం కరెంట్ పోల్స్ లైన్స్ ఎస్టిమేషన్స్ కొరకు స్థానిక 8 వార్డు కౌన్సిలర్ చిలక చిన్నకోటయ్యతో కలిసి పరిశీలించారు. ఈ ప్రణాళికలో వార్డుల్లో ప్రజల అవసరాల నిమిత్తం అంగన్వాడి మరియు దేవాలయాలు, చర్చిలకు ఉచి తంగా కరెంటు మీటర్స్ ను అందిస్తున్నారని అదేవిధంగా ఇందిరమ్మ గృహాల మీద నుంచి వెళ్లే త్రీఫేస్ లైన్ లను ఉచితంగా తొలగింపు కార్యక్రమం, నూతన గృహాల కొరకు కొత్త లైన్లు ఏర్పాటు, కరెంటు స్తంభాలు గాని లైన్లు కానీ ఒంగి కిందకు జారి ఉన్నట్లయితే తొలగింపు కార్యక్రమాన్ని ఉచితంగానే అధికారులు ప్రజలకు కల్పించే అవకాశం ఉందని దీనిని వైరా మున్సి పాలిటీలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. వైరా మున్సిపాలిటీలో 20 వార్డుల నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.



## ఉగాది ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలి

**అభివృద్ధి పథంలో మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం**

**మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ**

*వైరా టౌన్ మార్చి 18 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ ప్రజలందరికీ వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ పరాభావ నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. షడ్రుచుల సమ్మేళమైన ఉగాది పచ్చడి జీవితంలో కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని నేర్పుతుందని అదే స్ఫూర్తితో వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రణాళిక బద్ధం గా ముందుకు వెళుతున్నట్టు డాక్టర్ కాప చంద్రకళ తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కారమే పరామావధిగా తాను నిరంతరం శ్రమిస్తానని తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా పండుగను జరుపుకోవాలని సూచించారు. నూతన తెలుగు సంవత్సరంలో ప్రజల కుటుంబాల్లో ఆర్థిక ఆరోగ్య సంతోషాలను నిలవాలని



కోరుకుంటున్నట్లు చంద్రకళ మురళీకృష్ణ తెలిపారు. ఈ కొత్త సంవత్సరం ఉగాదినుండి పరాభవ నామసంవత్సరమే అంతమాత్రాన ఏడాదంతా అపజయాలు అవమానాలు వెంటాడుతాయని శంకించడం కాదు ప్రభవ నుంచి అక్షయ వరకు కాలచక్ర బ్రహ్మంలో ఏదో ఒక దశలో ఎన్నో కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయని అది సహజమని ఆ సవాళ్లను ఆత్మవిశ్వాసంతో అధిక మించమంటూ ప్రకృతి మనకు చేస్తున్న హితబోధ గానే భావించాలని ఆమె తెలిపారు.60 ఏళ్ల కాల చక్రంలో పరాభవ 40వ సంవత్సరము అని పరాభవ అంటే మనలోని అహంకారాన్ని చెడు ఆలోచనలను ఓడించి విజయానికి పునాది వేసేది అన్నారు. ప్రకృతి పులకించే ఈ వసంతకాలంలో ప్రారంభమయ్యే శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రజలందరికీ పాడిపంటలతో పాటు సుఖసంతోషాలు అందించాలని కోరారు. ఈ ఏడాది పుష్కలమైన వర్షాలతో పచ్చని పంటలతో వ్యవసాయ క్షేత్రాలు కళకళలాడాలని ఆమె తెలిపారు.ప్రజలందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

*వైరా టౌన్ మార్చి 18 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని హజరత్ ఇబ్నె తాలిబ్ కు చెందిన అల్ ఫలాహ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం 45 నిరుపేద కుటుంబాలకు 2500 విలువ చేసే రంజాన్ తోఫా కిట్లను యూత్ కమిటీ అధ్యక్షుడు షేక్. మహమ్మద్ రిజ్వాన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ పండుగను ప్రతి ఒక్క కుటుంబం సుఖసంతోషాల మధ్య జరుపుకోవాలని ఉద్దేశంతో గత ఆరు సంవత్సరాల నుంచి రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయ వంతం చేస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు మహమ్మద్ ఫిరోజ్, మహమ్మద్ రహీం, షేక్ సలీం, షేక్. షరీఫ్, షేక్ మదర్, షేక్ లైక్ ఉద్దీన్, షేక్ యాసిన్, షేక్ సాదిక్, షేక్ సల్మాన్, షేక్ ముస్తఫా, షేక్ వసీం, షేక్ రహమతుల్లా, షేక్ అఫ్రోజ్, షేక్ బుర్హాన్ తదితరులు పాల్గొన్నారు.






## ఇంటి పన్నులు వసూలు చేసి ట్రెజరీలో జమ చేయాలి

**ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్**

*కారేపల్లి మార్చి 18 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీలలో ఇంటి పన్నులు వసూలు చేసి కార్యదర్శులు ట్రెజరీ లో జమ చేయాలని ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని రావోజి తండ గ్రామపంచాయతీ నందు బుధవారం రికార్డులు,



పరిశీలించిన మండల పంచాయతీ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడుతూ. రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకొని ఉండాలని ఆదేశించారు.గ్రామపంచాయతీ, ట్రాక్టర్ ఇన్సూరెన్స్, రెన్యువల్ చేసిన, ఇన్సూరెన్స్ పత్రాలు, ట్రాక్టర్ డ్రైవర్ కు అందజేశారు. ట్రాక్టర్ కుసంబంధించిన అన్ని పత్రాలు, ఉంచుకోవాలని, జాగ్రత్తలు వహించాలని, సూచించారు.. 99 రోజుల ప్రణాళిక రికార్డులు, ఆఫ్టర్ బిఫోర్ తయారు చేసి ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి కి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ బి బాలు నాయక్ గారుపంచాయతీ కార్యదర్శి, కొండపల్లి అనిల్ కుమార్ ఎంపీడబ్ల్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## జాతీయ రహదారి 930పీ భూసేకరణపై రైతుల ఆవేదన

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని వినతి**

*కారేపల్లి మార్చి 18 ప్రభాతవార్త*

జాతీయ రహదారి కోసం భూములు కోల్పోతున్న ఎకరాకు 30 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరుతూ బాధిత బాధిత రైతులు బుధవారం ఖమ్మం ఆర్డీవో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు . నేషనల్ హైవే 930 పనులలో భాగంగా సింగరేణి మండలం పరిధిలోని పోలంపల్లి నుండి టేకులగూడెం వరకు రైతుల భూములను ప్రభుత్వం విస్తరణలో భాగంగా సేకరిస్తున్నారు. హైదరాబాద్ వలిగొండ నుండి కొత్తగూడెం వరకు మంజూరైన జాతీయ రహదారి 930పీ నేషనల్ హైవే పనుల్లో భాగంగా భూసేకరణ ప్రారంభమైంది.ఈ క్రమంలో కారేపల్లి మండల పరిధిలోని అయితే, ప్రస్తుత మార్కెట్ ధర ఎకరానికి సుమారు ..30 లక్షలు ఉన్నప్పటికీ, అధికారాలు కేవలం ..11 లక్షల పరిహారం మాత్రమే నిర్ణయించడం వల్ల గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతం గిరిజన రైతులు పూర్తిగా ఈ భీములపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు తమకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై పోలంపల్లి సర్పంచ్ దారావత్ హేమలత, మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్ ఆధ్వర్యంలో రైతులు ఖమ్మం ఆర్టీవో,అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రంసమర్పించారు.రైతులకు న్యాయం చేయాలని కోరగా,అదనపు కలెక్టర్ స్పందిస్తూ గిరిజన రైతులకు తగిన న్యాయం చేస్తామని హామీఇచ్చారు.ఈకార్యక్రమంలో రైతులు మల్బూర్, సుదీప్,సోమల, రాందాస్, జరపల వీరన్న, రమేష్, రాజేష్, దేవా,బానోత్ హౌసింగ్,పులి వీరన్న, లాల్ సింగ్, భద్రు దేవులాల్, వీరు , తదితరులు పాల్గొన్నారు.






## నెరవేరునున్నపామాయిల్ రైతులు కళ..

**- పామాయిల్ ఫ్యాక్టరీ పనులు పరిశీలించిన డాక్టర్ మట్టా...**

**సత్తుపల్లి మార్చి 18 ప్రభాతవార్త :**



సత్తుపల్లి నియోజకవర్గంలోని ఏంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామంలో నూతనంగా 100 కోట్ల రూపాయల అంచనా వ్యయం తోనిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. ఇక్కడ నిర్మిస్తున్న ఈ పామాయిల్ ఫ్యాక్టరీ పూర్తిగా మలేషియా దేశఅధునాతనటెక్నాలజీతో ప్రభుత్వం, ఆయిల్ పెడ్ ల ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపట్టింది. ఫ్యాక్టరీ లో మెకానికల్ ,సివిల్ పనులు దాదాపు 60 నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయి. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ఏడాది క్రితం రాష్ట్ర వ్యవసాయ సహకారశాఖ మంత్రి తుమ్మ నాగేశ్వరరావు శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు ఆయిల్ పేడ్ రాష్ట్ర ప్రాజెక్టు అధికారి శ్రీకాంత్ రెడ్డి సంబంధిత అధికారులు పలుసార్లు నిర్మాణ పనులు పరిశీలించిసంబంధితకాంట్రాక్టర్లుకు సలహాలు సూచనలు ఇస్తూపనులు యాగవంతంగా నిర్మాణాలు కొనసాగించేలా చర్యలు తీసుకున్నారు.మరో నాలుగు నెలలలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణాలు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని ఆయిల్ పెడ్ అధికారులు పేర్కొంటున్నారు.ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ల కృషి పట్టుదలతో ఈ ప్రాంత పామాయిల్ రైతుల ఆశలు నెరవేర్చాలని కల్లూరుగూడెం గ్రామంలో అదునాతన టెక్నాలజీతో ఈ పామాయిల్ ఫ్యాక్టరీ మంజూరు



చేయించి నిర్మిస్తున్నారు. పామాయిల్ పంట రైతాంగానికి లాభసాటిగా ఉండటంతో ఈ ప్రాంతంలో రైతాంగం పామాయిల్ పంటల సాగుపై ఎక్కువగామొగ్గుచూపుతున్నారు. ఈ ప్రాంతంలో 12వేల ఎకరాల్లో రైతులు పండిస్తున్న పామాయిల్ గెలలు ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీకి రవాణా చేస్తున్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఈ ఫ్యాక్టరీ వల్ల సత్తుపల్లి నియోజకవర్గ రైతులతో పాటు ఖమ్మం జిల్లాలోని 21 వేల ఎకరాల్లో పండిస్తున్న పామాయిల్ రైతాంగానికి ఈ ఫ్యాక్టరీ దగ్గరలో ఉంటుందని, ప్రస్తుతం ఈ ఫ్యాక్టరీ సామర్థం గంటకు 15 వేల టన్నులగానుగ తో ప్రారంభమై క్రమేపి 60 వేల టన్నులు సామర్థంతో గానుగ ఆడనుండడంతో త్వరలో పామాయిల్ రైతుల కళ నెరవేరనుంది.

**- ఫ్యాక్టరీ నిర్మాణాలు పరిశీలించిన డాక్టర్ మట్టా...**

నియోజకవర్గ పరిధిలోని కల్లూరుగూడెం గ్రామంలో నూతనంగా అధునాతన టెక్నాలజీతో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు తీరును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, పామాయిల్ రైతులతో కలిసి బుధవారం పరిశీలించారు. నిర్మాణ పనులు యాగవంతంగా జరుగుతున్నాయని దాదాపు పూర్తి కావచ్చాయని, మరో నాలుగు నెలల్లో ఫ్యాక్టరీ అందుబాటులోకి వస్తుందని పామాయిల్ ఫ్యాక్టరీనిర్మాణ పనులు పర్యవేక్షి స్తున్న ఇంచార్జ్ పవన్ కుమార్, డాక్టర్ మట్టా దయానందకు వివరించారు. ఇక్కడ నిర్మించే ఈ ఫ్యాక్టరీ వల్ల ఎటువంటి కాలుష్యం జరగకుండా టెక్నాలజీ వాడాలని సంబంధిత అధికారికి, కాంట్రాక్టర్కు డాక్టర్ మట్ట దయానంద్ సూచించారు. డాక్టర్ మట్ట వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు సోమిరెడ్డి, వెల్ది జగన్మోహన్రావు, రాసూరు గంగరాజు,గొర్ల సంజీవరెడ్డి ఫైజిద్దీన్, గంగాధర్ రావు, కుక్కపల్లి శ్రీను, పలువురు సర్పంచులు రైతులు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.

## వైకుంఠధామం పనులు పరిశీలించిన డాక్టర్ మట్ట, చైర్ పర్సన్...

**సత్తుపల్లి మార్చి 18 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మున్సిపాలిటీలోని పట్టణ శివారులో ఉన్న వైకుంఠధామాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానందు విజయకుమార్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా బుధవారంపరిశీలించారు. సింగరేణి సంస్థ సహకారంతో వైకుంఠధామం ప్రాంగణం లో గోతులు మయం లేకుండా సుందరంగా తీర్చిదిద్దేందుకు మట్టి పనులు చేపట్టారు, ఇట్టి పనులు తీరును డాక్టర్ మట్ట దయానందు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ పాషా పరిశీలించి, మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, ఏఈ సురేష్ లకు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాలలో బాలాజీ విద్యార్థులు విజయదూందుబి

**కల్లూరు, మార్చి 18, ప్రభాతవార్త :**

నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో కల్లూరు బాలాజీ హై స్కూల్, కోచింగ్ సెంటర్ విద్యార్థిని విద్యార్థులు 12 సీట్లు సాధించి విజయ ధూందుబి సాధించినట్లు కరస్పాండెంట్ వలసాల బాలాజీ తెలిపారు సీట్లు సాధించిన విద్యార్థులు జి ప్రశ్విత రెడ్డి, ఎన్ అఖిల్ సాయి, ఎన్ శ్రీ హర్ష, షేక్ సాదిక్, జె సాత్విక, జి కృతి ప్రితిక, ఎం వర్షిని, సిహెచ్ జీవన హారిణి గాంధీ, వై. క్షి దక్ష్, ప్రణీత్, జశ్వంత్, వరుణ్, లు పాలేరు, కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్, ఈస్ట్ గోదావరి లలో గల నవోదయ పాఠశాలలో సీట్లు సాధించారని ఆయన తెలిపారు. సీట్లు సాధించిన



విద్యార్థులను అభినందిస్తూ, హర్షం వ్యక్తం చేశారు, తల్లిదండ్రులు ప్రముఖులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మాజీ మున్సిపల్ చైర్మన్..

**సత్తుపల్లి మార్చి 18 ప్రభాతవార్త:** తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్ లు సత్తుపల్లి నియోజకవర్గ, పట్టణ ప్రజలకు శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ఉగాది నుండి కాలచక్రం తిరిగి మొదలౌతుందని, చెట్లు చిగురిస్తూ ప్రకృతిలో నూతనోత్తేజం నెలకొంటుందన్నారు. వ్యవసాయ పనులను రైతన్నలు ఉగాదినుండే ప్రారంభిస్తారని అందువల్ల ఉగాదిని వ్యవసాయ నామ సంవత్సరంగా పిలుచుకోవడం ప్రత్యేకతన్నారు.ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపి, శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా జీవించేలా దీవించాలని ప్రకృతిమాతను సండ్ర వెంకట వీరయ్య, మహేష్ లు ప్రార్థించారు.





## నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దంపతులు...

**సత్తుపల్లి మార్చి 18 ప్రభాతవార్త:**

తెలుగు సంవత్సరాది శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్



నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో నియోజకవర్గంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలు సుఖ సంతోషాలతో వర్తక, వాణిజ్య, రంగాలతో, పాడిపంటలతో సమృద్ధిగా జీవించాలని వారు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన డిఆర్డిఏ విద్యా చందన

**- సులబ్ కాంప్లెక్స్ పనులను పూర్తి చేసి ప్రారంభించాలి**

**- ఆర్టీసీ అధికారులు బస్టాండ్ను వినియోగంలోకి తీసుకురావాలి**

**చంద్రుగొండ ప్రభాతవార్త :** చంద్రుగొండ మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను బుధవారం డిఆర్డిఏ విద్యా చందన పరిశీలించారు. ముందుగా చంద్రుగొండ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ (సామాజిక మరుగుదొడ్ల) కాంప్లెక్స్ ను ఆమె పరిశీలించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ పరిశీలించి ఆర్టీసీ బస్టాండు ఎందుకు వినియోగంలో లేదని స్థానిక అధికారులను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు స్థానికులు మాట్లాడుతూ.. ఆర్టీసీ అధికారులకు ఆదాయ వనరులు ఉన్నా కూడా ఆర్టీసీ బస్టాండ్ ని పట్టించుకోవడం లేదన్నారు. అలాగే బస్టాండ్ కోసం స్థలం ఇచ్చిన దాతలు కూడా ఆర్టీసీ బస్టాండు వినియోగించడం లేదని. వారి భూమిని వాళ్లు తీసుకుంటామని చెబుతున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆమె ఆర్టీసీ అధికారులకు ఫోన్ లో మాట్లాడే ప్రయత్నం చేసినప్పటికీ ఆర్టీసీ అధికారుల ఫోన్లు కలవలేదు. ఆర్టీసీ అధికారులతో స్వయంగా మాట్లాడి ఆర్టీసీ బస్టాండ్ ను వినియోగం లోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం బెండలపాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వివో బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలించారు. అక్కడి నుంచి గుర్రాయిగూడెం గ్రామంలో డ్రాగన్ ఫ్రూట్ తోటను, వివో భవన పునాది నిర్మాణ పనులను, రావికంపాడు గ్రామపంచాయతీలో డ్రెయిన్ ఎండ్ సోక్ పిట్ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి అన్నారు. చంద్రుగొండలో ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న టాయిలెట్, మరుగుదొడ్ల, సమస్య తీరనుంది అన్నారు. ఇప్పటికే పనులన్నీ పూర్తయ్యాయని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అలాగే డ్వాక్రా మహిళలకు సంబంధించిన వివో బిల్డింగుల పనులు కూడా ముమ్మరంగా కొనసాగుతున్నాయని. అవి కూడా త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి అన్నారు. అలాగే రైతులకు కూడా



ఎనర్జీస్ నిధుల ద్వారా పండ్లు, కూరగాయలు, పంటలు వేసి అదిక లాభాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, మండల పంచాయతీ అధికారి ఎండి ఖాన్, సర్పంచ్లు ఇస్లావత్ రుక్మిణి, బొర్రా లలిత, ఉప సర్పంచ్లు అంతటి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఎల్ ప్రశాంత్, బానోతు బాలు, వార్డు నెంబర్లు బుంగ శ్రీనివాస్, గ్రామస్తులు బోలే, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

*నేలకొండపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:*

ఉపాధి హామీ పథకం పనులను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య



వెల్లడించారు.బుధవారం కోనాయిగూడెం గ్రామం నందు ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలించారు. కూలీల మస్టర్ ను తనిఖీ చేశారు. కూలీల హాజరును స్వయంగా సెల్ఫోన్ లో తీశారు. ఉపాధి హామీ పథకం లో వచ్చిన మార్పులను కూలీలకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం.యర్రయ్య మాట్లాడుతూ పథకం యెక్క నిబంధనలు పాటించి కూలీ వేతనాలు పొందాలని చెప్పారు. పని ప్రదేశాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కూలీ అడిగిన ప్రతీ ఒక్కరికి పని కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకం పనుల వినియోగంలో జిల్లాలోనే మండలం ఆదర్శంగా ఉండేలా ఎక్కువ మంది కూలీలు హాజరైయ్యాలా చూడాలనిఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కోనాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ నాగేందర్, క్షేత్ర సహాయకులు తిగుళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం విజయవంతం

*నేలకొండపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గువ్వలగూడెం గ్రామం నందు రెండవ రోజైన బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఉచిత వైద్య శిభిరం విజయవంతమైంది.శ్రీరక్ష చారిటీ ఆర్గనైజేషన్ ఖమ్మం వారిచే నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరంలో 75 మంది




రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంతకు ముందు గ్రామంలో శ్రీరక్ష చారిటీ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన శారీరక, మానసిక ఆరోగ్య అవగాహన యాత్రను ఆగ్రామ సర్పంచ్ రావెళ్ల జ్యోతి ప్రారంభించారు. ఈ యాత్రలో భాగంగా గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో తిరుగుతూ గ్యాస్ట్రో, కాలేయ, మూత్రపిండ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీరక్ష గ్యాస్ట్రో హాస్పిటల్ అధ్యక్షులు డాక్టర్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు వారాంతపు సంతకు వేలంపూర్తి..

## సొంతం చేసుకున్న కంచర్ల జీవన్ రెడ్డి

*కూసుమంచి, మార్చి 18 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలో నిర్వహించే వారాంతపు సంత వేలంపాట బుధవారం ముగిసినట్లు ఇన్ చార్జ్ ఎంపీడీవో రాజారావు ప్రకటించారు. బుధవారం పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో



గ్రామసర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ వేలంపాట కార్యక్రమంలో జుజ్జులరావుపేట గ్రామానికి చెందిన కంచర్ల జీవన్ రెడ్డి వేలంపాటలో పాల్గొని రూ.49లక్షల యాభైవేలకు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సంతవేలం పాట ఇప్పటికే రెండుసార్లు సరైన ధర రాకపోవడంతో వాయిదా వేశారు. బుధవారం మూడవ వాయిదా ఇచ్చి పూర్తి చేసినట్లు తెలిపారు. పాట కైవసం చేసుకున్న వారు 24గంటలలో షరతుప్రకారం చెల్లించవల్సిన సొమ్ము పంచాయతీకి డీడీ లేదా నగదు రూపంలో చెల్లిస్తే అగ్రిమెంట్ చేయించి అప్పగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరీష్, జుజ్జులరావుపేట పంచాయతీ కార్యదర్శి రవిశంకర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారు రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలి

**153 మంది రైతులకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు**

**ఈనెల 25 లోగా దరఖాస్తు చేసుకొని రైతు భరోసాను పొందాలి**

**కామేపల్లి ఏవో బి.తారా దేవి**

*కామేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:*

అర్హులైన రైతులు రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి భూక్య తారా దేవి బుధవారం కోరారు.ఫిబ్రవరి 28 నాటికి మండలంలో 153 మంది రైతులు కొత్తగాపట్టాదారు పాసుపుస్తకాలు పొందారని వారందరూ రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.పాస్ బుక్ పొందిన లేదా డిజిటల్ సైన్ అయిన రైతులు రైతు భరోసా పథకానికి అర్హులు అన్నారు.గ తంలో రైతు భరోసా పొందిన రైతులు దరఖాస్తు చేయనవసరం లేదు అన్నారు.కొత్తగా పాస్ పుస్తకం పొందిన రైతులు పాస్ బుక్ జిరాక్స్ లేదా డిజిటల్ సైన్ అయిన కాపీ ,ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాం కు ఖాతా జిరాక్స్ దరఖాస్తు ఫారంకు జతపరచి సంబంధిత వ్యవసాయ విస్త రణ అధికారిని సంప్రదించి దరఖాస్తు అందజేయాలని కోరారు.దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 25 చివరి తేదీ అన్నా రు.పాత లింగాల రైతు వేదికలో అర్హులైన రైతుల నుండి దరఖాస్తులను స్వీకరిం చడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి.జగదీశ్వర్,రైతులు శేఖర్,పగిళ్లపల్లి నాగేశ్వ రరావు,సపావట్ చందర్, సపవట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# వరి రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

## జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య

*కూసుమంచి, మార్చి 18 (ప్రభాతవార్త) :*

వరిలో ప్రస్తుతం వచ్చే చీడపీడలపట్ల రైతులు అప్రమత్తంగా ఉండి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య సూచించారు. బుధవారం కూసుమంచి మండలంలోని జుజ్జులరావుపేట గ్రామంలో వరి పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఏవో వాణితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో చీడపీడల పట్ల సస్యరక్షణ చర్యలు పాటించాలని రైతులకు సూచించారు. అనంతరం తురకగూడెం గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా భూసార పరీక్ష కొరకు మట్టి నమూనాల సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం కూసుమంచి గ్రామంలోని గడ్డి సత్యనారాయణరెడ్డి అనే రైతు సాగు చేసిన అరటి తోటను, డ్రాగన్ పండ్ల తోటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు జానీ బాబా, నవీన్, రవీందర్, రైతులు పాల్గొన్నారు.






# ఉగాది కవి సమ్మేళనంలో కొత్తపల్లి కృష్ణారావుకు సత్కారం

*కామేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్ట్ గా విధులు నిర్వహి స్తున్న కవి, రచయిత, మిమిక్రీ కళాకారు డు కొత్తపల్లి కృష్ణారావు



ఉగాది కవి సమ్మేళనంలో సత్కారం అందుకున్నారు.శ్రీ పరాభవ నామ సంవత్స రం ఉగాది వేడుకల్లో బుధవారం నెల్లూరు జిల్లా సర్వేపల్లి మండలం వెంకటాచలం లో ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం జాతీయ స్థాయిలో నిర్వహించిన కవి సమ్మేళనంలో కృష్ణారావు "శాంతి సౌరభం" అన్న కవితకు సత్కారం అందు కోవడం జరిగింది.ఈ కవి సమ్మేళనంలో ముఖ్య అతిథిగా హాజరు అయిన సర్వే పల్లి శాసన సభ్యుడు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి కొత్తపల్లి కృష్ణారావు ను ప్రశంసా పత్రం, పట్టు కండువా తో సత్క రించడం జరిగింది.

# కొణిజర్ల మండలంలో వడగళ్ళ వాన బీభత్సం.

## .మొక్కజొన్న రైతుల్లో వణుకు..

*.కొణిజర్ల మార్చి 18ప్రభాత వార్త :*



మండలంలో బుధవారం సాయంత్రం వడగండ్ల వాన బీభత్స ం సృష్టించింది.అల్ప పీడనం ద్రోణి ప్రభావంతో తుఫాను హెచ్చరికల నేపథ్యంలో మండల పరిధిలో చిన్న మునగాల, కాచారం,పెద్దగోపతి , గోపవరం,పల్లిపాడు, తదితర గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన బీభత్స ం సృష్టించింది.ఇట్టి వర్షానికి అక్కడక్కడ చేతికొచ్చిన మొక్కజొన్న పంట నేల కూలింది.తుఫాన్ ఇలానే కొనసాగితే పరిస్థితేంటనే దిగులుతో మొక్కజొన్న రైతుల గుండెల్లో వర్షం వణుకు పుట్టించింది.

# ముస్లిం లకు రంజాన్ తోఫాలు పంపిణీ చేసిన కెప్టెన్ బంజర సర్పంచ్

*కామేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర పంచాయతీ పరిధిలోని ముస్లిం లకు ఆ పంచాయతీ సర్పంచ్ బుధవారంరంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రజా పాలన ప్రభుత్వం పేద ముస్లిం కుటుంబాలకు కానుకగా అందించిరంజాన్ తోఫాలను వారికి పంపిణీ చేశారు.రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరారు.అనంతరం అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించిన బాలల హక్కుల అవగాహన కార్యక్రమం లో సర్పంచ్ అచ్చమ్మ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ముస్లింలు, అంగన్వాడీలు, తల్లులు, గర్భిణీలు, గ్రామస్తులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులుపాల్గొన్నారు.



# ఖమ్మం రియల్ వ్యాపారంలోకి శ్రేయస్ ఎంట్రీ

**కలెక్టరేట్ వద్ద 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో వెంచర్ ఏర్పాటు**

**నేడు సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్న బ్రోచర్ విడుదల**

**శ్రేయస్ అధినేత గండ్ర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వెంచర్**

**ప్రముఖ హీరోయిన్ మీనాక్షి చౌదరి, సింగర్ సునీత ముఖ్యఅతిథిగా హాజరు**

ప్రభాతవార్త ప్రతినిధి ఖమ్మం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశంలోని అనేక రాష్ట్రాలలో శ్రేయస్ గ్రూపు గురించి తెలియని వారు లేరు. శ్రేయస్ సంస్థ అధినేత గండ్ర శ్రీనివాసరావు అతి చిన్న వయసులోనే పెద్ద వ్యాపారవేత్తగా పేరుగాంచారు. ఆయన గురించి రెండు తెలుగు రాష్ట్రాలలో తెలియని వారు లేరు. ఖమ్మం జిల్లా కల్లూరు మండలానికి చెందిన ఆయన హైదరాబాదు కేంద్రంగా అనేక వ్యాపార సంస్థలను నెలకొల్పి ప్రజల్లో తనకంటూ ఒక ముద్ర వేశాడు. శ్రేయస్ అంటేనే ఒక నమ్మకం,విశ్వాసం అనేది కలిగించేలా ఆయన నిరంతరం శ్రమ పడ్డాడు. ఇప్పటికే శ్రేయస్ సంస్థ అనేక వ్యాపారాలలో విజయవంతంగా అభివృద్ధిలో దూసుకు వెళ్తుంది. వినోదం, మీడియా,సినిమా ఈవెంట్స్ ను తనదైన శైలిలో నిర్వహిస్తూ ప్రజలందరి అభిమానాన్ని చూరగొంటుంది. సంస్థను స్థాపించిన 15 సంవత్సరాల లోనే ఐదువేల ఈవెంట్స్ ను నిర్వహించడంతోపాటు 2500 సినిమా ప్రమోషన్స్ ను నిర్వహించి చరిత్రను సృష్టించింది. అంతేకాకుండా అనేక వ్యాపార సంస్థలను నెలకొల్పి ఆయా తమదైన శైలిలో అగ్రభాగాన నిలుస్తుంది. అలాంటి శ్రేయస్ సంస్థ అధినేత గండ్ర శ్రీనివాసరావు సొంత జిల్లా అయినా ఖమ్మంలో నిర్మాణ రంగంలో అడుగుపెట్టబోతుంది. ఆ సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం సమీపాన కొత్త కలెక్టరేట్ వద్ద వందనం రోడ్ లో బటర్ ఫ్లై జంక్షన్ వద్ద 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో శ్రే యస్ వన్ సిటీ వెంచర్ ను ఈనెల 19వ తేదీన తెలుగువారి పండుగ అయిన ఉగాది పర్వదినాన సాయంత్ర సమయంలో శ్రేయస్ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగనుంది. నిర్మాణానికి సిద్ధంగా ఉన్న ఓపెన్ ప్లాట్స్ వెంచర్ ను గురువారం ప్రారంభించనుంది. తెలంగాణ లో అత్యంత వేగంగాఅభివృద్ధి చెందుతున్న నగరాలలో ఖమ్మం ముందు వరుసలో ఉన్నది. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు వ్యూహాత్మక




స్థానం లో ఉన్న ఖమ్మం భవిష్యత్ అభివృద్ధికి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని అనడంలో అతిశయోక్తి లేదు. శ్రేయస్ సంస్థ ఏర్పాటు చేయబోయే ఈ వెంచర్ ఇప్పటికే ఖమ్మం జిల్లాలో సంచలనంగా మారింది. వినూత్నమైన పద్ధతుల్లో మధ్యతరగతి, ఉన్నతి వర్గాల ప్రజలు ఆలోచనలకు,అభిరుచికి అనుగుణంగా ఈ వెంచర్ నిర్మాణం అవుతుంది. రానున్న భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నారు. ఉగాది పర్వదినాన జరిగే ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రముఖ హీరోయిన్ మీనాక్షి చౌదరి, ప్రముఖ సింగర్ సునీతలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ మేరకు శ్రేయస్ మీడియా సంస్థ అధినేత గండ్ర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న అతిరథ మహారథులు, సినీ ప్రముఖులు,వ్యాపార దిగ్గజాలు,పలు విద్యా సంస్థల అధినేతలు,ఉన్నతాధికారులు అనేకమంది వేల సంఖ్యలో హాజరుకానున్నారు

# గుడి కట్టించి.. గూడు కోల్పోయాడు

**భక్తి కోసం ఆస్తుల త్యాగం.. పూరి గుడిసెలో పరమభక్తుడి పూజ!**

**పూజారి'మూతి వీరభద్రం' కన్నీటి గాథ**

ఇల్లందు,మార్చి18,ప్రభాతవార్త:

దేవుడిపై భక్తితో తనకున్న సర్వస్వాన్ని ధారపోశాడు, ఊరికోసం దైవభక్తితో అద్భుతమైన ఆలయాన్ని నిర్మించాడు. 30 ఏళ్లుగా దేవుడికై సర్వస్వాన్ని అర్పిస్తున్నాడు. ఆయన సేవకై పరితపిస్తున్నాడు. ఆ పరమాత్ముడి సన్నిధిలో నిత్యం పూజలను నిర్వహిస్తూ ఆయన ఆశీస్సుల కై ఆరాటపడుతున్నాడు.కానీ నేడు ఆ స్వామి సేవలో తరిస్తున్న ఆయనకు తలదాచుకోవడానికి సొంత ఇల్లు కూడా లేదు. ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని గేట్ పొలం పల్లిలో వెలుగుచూసిన ఈ హృదయ విదారక ఉదంతం భక్తులను కలచివేస్తోంది.లోకమంతా దేవుడిని కోర్కెలు కోరుకుంటే.. ఆయన మాత్రం దేవుడి కోసమే తన జీవితాన్ని ధారపోశారు. ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం గేట్ పొలం పల్లి గ్రామంలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయ పూజారి మూతి వీరభద్రం కథ భక్తికి, త్యాగానికి నిలువెత్తు నిదర్శనం. గ్రామంలో స్వామి వారికి ఒక సుస్థిరమైన ఆలయం ఉండాలని సంకల్పించిన ఆయన, ఆర్థిక వనరులు లేకపోయినా వెనుకాడలేదు. తనకున్న భూమిని, పూర్వీకుల ఆస్తులను విక్రయించి లక్షల రూపాయల వ్యయంతో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేశారు. రాతి గుడి కట్టించి.. తాను పూరి గుడిసెలోకి..ఆలయం అద్భుతంగా రూపుదిద్దుకుంది.. నిత్యం భక్తుల రాకతో కళకళలాడుతోంది. కానీ, ఆ ఆలయ నిర్మాణానికి సర్వస్వం అర్పించిన పూజారి వీరభద్రం పరిస్థితి





మాత్రం నేడు దయనీయంగా మారింది. ఆస్తులన్నీ విక్రయించడంతో ప్రస్తుతం ఆయనకు సొంత ఇల్లు కూడా లేకుండా పోయింది. చిరిగిన పెంకులు, కర్రలతో నిర్మించిన ఒక చిన్న పూరి గుడిసెలో భార్యాపిల్లలతో కలిసి కాలం వెళ్లదీస్తున్నారు. కనీస సౌకర్యాలు లేని ఆ నివాసంలో వర్షం పడితే కురుస్తూ, ఎండకు మాడుతూ ఆయన పడుతున్న ఇబ్బందులు స్థానికులను కన్నీరు పెట్టిస్తున్నాయి.

**కష్టాల్లోనూ వీడని దైవ**

సేవఇంట్లో పూట గడవడం కష్టంగా ఉన్నా, ఒంటి నిండా అప్పులు ఉన్నా.. వీరభద్రం మాత్రం స్వామి సేవలో విరామం తీసుకోవడం లేదు. ప్రతిరోజూ తెల్లవారుజామునే లేచి ఆలయ శుద్ధి చేసి, ధూప దీప నైవేద్యాలను సమర్పిస్తున్నారు. తన ఆకలి కంటే స్వామి వారి నైవేద్యమే ముఖ్యమని నమ్మే ఈ గిరిజన పూజారి నిబద్ధతను చూసి గ్రామస్తులు ఆశ్చర్యపోతున్నారు.

**ప్రభుత్వానికి, దాతలకు విన్నపం..**

ఒక సామాన్య గిరిజన భక్తుడు ఆలయం కోసం ఇంత త్యాగం చేయడం అరుదైన విషయమని, అటువంటి వ్యక్తిని ప్రభుత్వం



ఆదుకోవాలని గ్రామ పెద్దలు కోరుతున్నారు. ఇందిరమ్మ ఇల్లు: భద్రాచలం ఐటీడీఏ (ఐటీడీఏ) అధికారులు స్పందించి వీరభద్రం కుటుంబానికి తక్షణమే ఒక ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ..

దేవాదాయ శాఖ సహకారం: రాష్ట్ర దేవాదాయ శాఖ ఈ ఆలయాన్ని గుర్తించి, నిత్య పూజల కోసం మరియు పూజారి గౌరవ వేతనం కోసం నెలవారీ ఆర్థిక సహాయం అందించాలని విన్న విస్తు న్నారు. "సమాజంలో దేవాలయాలను ఆస్తిగా చూసే వారు కొందరైతే.. ఆ దేవుడి కోసం ఆస్తులనే వదులుకున్న మహానుభావుడు వీరభద్రం. ఇలాంటి వారిని ఆదుకోవడం మనందరి బాధ్యత." స్థానిక భక్తుల ఆవేదన.ఈ వార్త చూసైనా ఉదార హృదయులైన దాతలు, ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ భిత్యాగధనుని పూజారికి అండగా నిలుస్తారని ఆశిద్దాం.

## ఒకరి సస్పెండ్.. మరొకరికి షోకాజ్

**వసతి గృహ వార్డనులపై వేటు**

**వార్త కథనాలపై అధికారుల స్పందన**

**ఒకరి సస్పెండ్.. మరొకరికి షోకాజ్ నోటీస్**

**వసతి గృహ వార్డెన్లపై అధికారుల వేటు**

**వార్త కథనాలపై స్పందించిన యంత్రాంగం**

ఇల్లందు, మార్చి 18, ప్రభాతవార్త:




వసతి గృహాలలో వెలుగులోకి వచ్చిన అవకతవకలపై అధికార యం త్రాంగం కఠిన చర్యలకు దిగింది. వార్త కథనాల నేపథ్యంలో విచారణ చేపట్టిన అధికారులు ఒక వార్డెన్ను సస్పెండ్ చేయడంతో పాటు మరో వార్డెన్కు షోకాజ్ నోటీసు జారీ చేశారు విశేషం.ఇల్లెందు లోని పలు వసతి గృహాలలో విద్యార్థుల రక్షణ, సంక్షేమం, ఆహార నాణ్యత, నిర్వహణలో లోపాలపై ఇటీవల వార్తలు కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ కథనాలను సీరియస్గా తీసుకున్న ఉన్నతాధికారులు తక్షణ విచారణకు ఆదేశాలు జారీ చేశారు.విచారణలో కొన్ని నిర్లక్ష్యాలు, విధి విరుద్ధ చర్యలు బయటపడటంతో ఎస్సీ బాలుర హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేశారు. అదే సమయంలో ఎస్సీ బాలికల (పాత) వార్డెన్కు కారణం చూపాలని షోకాజ్ నోటీసు జారీ చేశారు.విద్యార్థుల రక్షణ,ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని అధికారులు హెచ్చరించారు. వసతి గృహాల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ చర్యలతో ఇతర వసతి గృహ సిబ్బందిలో కలకలం రేగగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అధికారులు సూచించారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే సహించేది లేదు : తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్

**వార్తా కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు**

**ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు**

ప్రభుత్వార్త, ఖమ్మం రూరల్ :




ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటివారైనా సహించేది లేదని రూరల్ తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ హెచ్చరించారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి రెవిన్యూ పరిధిలోని ప్రభు త్వ భూమిని కొందరు అక్రమార్కులు ఎకరాల్లో పంచుకుని గ్రానైట్ వ్య ర్థాలకు విక్రయి స్తున్నారు. దీంతో స్థానిక ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై ఈనెల 17న వార్తపత్రికలో ప్రభుత్వ భూమిని గ్రానైట్ వ్యర్థాలకు అమ్ముకుంటున్న అక్రమా ర్కులు అనే శీర్షికన కథనం ప్రచురించడం జరిగింది. ఈ కథనానికి రెవిన్యూ అధికారులు స్పం దించారు. బుధవారం తహసీల్దార్తో పాటు ఆర్ఐ కేవీవి. ప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ భూమిలోని క్వారీలో అక్రమంగా గ్రానైట్ వ్యర్థాలు పోస్తున్న రెండు లారీలను పట్టుకుని సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు. అట్టి ప్రభుత్వ భూమిలో ఎలాంటి వాహనాలు రాకుండా గాడి కొట్టించి, గ్రానైట్ రాళ్లను అడ్డుగా పెట్టించారు. ప్రభుత్వ భూముల జోలికి వచ్చిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ప్రజా అవసరాలకు మాత్రమే ఉపయోగించడం జరుగు తుందన్నారు. దానిని అతిక్రమించి ఎవరైనా ప్రవర్తిస్తే సహించేది లేద న్నారు. కార్యక్రమంలో జీపీవో చీమల నాగేంద్రబాబు, ఎం. కోటేశ్వ రరావు, ఎం. వీరబాబు వీఆర్ఏలురాంసైదులు, బాబు పాల్గొన్నారు.

# కనుల పండువగా..శివపార్వతుల తిరు శాంతి కళ్యాణ మహోత్సవం.

## 14వ వార్షిక మహోత్సవం..రుద్రహోమం.

ఏన్కూరు,మార్చి18, ప్రభాత వార్త :

మండల కేంద్రమైన ఏనుకూరులోని సాయి నగర్ కాలనీలో శ్రీ అన్నపూర్ణ స మేత కాశి విశ్వేశ్వర స్వామి వారి శివాలయంలో స్వస్థ శ్రీ చాంద్రవ



మానేన శ్రీ విశ్వా వసు నామ సంవత్సర పాల్గుణ మాస బహుళ చతుర్దశి పూర్వా భాద్ర నక్షత్రం బుధవారం శివ పార్వతుల తిరు శాంతి కళ్యాణ మహోత్సవ వేడుక ను శివాలయం అర్చకులు మేడూరి కిరణ్ కుమార్..మేడూరి కిషోర్ కుమార్ అంగరంగ వైభవంగా నిర్వహించారు.శివాలయం నిర్మించి 13 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 14వ వార్షిక మహోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తెల్లవారు జామున 4:00 గంటలకు సుప్రభాత సేవతో కార్యక్రమ ము ప్రారంభమై..మంగళ తోరణాలతో శ్రీ విఘ్నేశ్వర స్వామిపూజ..పుణ్యా: వాచనం..దీక్షాధారణ..పంచగ వ్య ప్రాసన..ఆరాధన..పంచామృతాభిషేకం.. సహస్ర బిల్వార్చన..ఆరాధన..అనంతరం మంగళ వాయిద్యాలతో పవిత్ర జ లాలతో అభిషేక కార్యక్రమాలు పాలు..పెరుగు నెయ్యి..తేనె..చక్కెర..పంచా మృత అభిషేకాలుతో పాటు18 రకాల పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమాన్ని వేద పండితులు స్వామివారికి నిర్వహించారు.ఉదయం గం :8:30 నిమిషాల కు బిల్వార్చన కార్యక్రమం..ఉదయం గం :9:10నిమిషాలకు రుద్రహోమం..న వగ్రహాది హోమాలు..పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు.శి వాలయం కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణ వేదికను మామిడి తోరణాలతో..రం గు రంగుల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు.వేద పండితులు మేడూరి కిరణ్ కుమార్..కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవ వే డుక జరిగింది.మొదట స్వామి..అమ్మ వారి విగ్రహాలను అలంకరించి..ఆ త ర్వాత స్వామివారి ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు.అనంతరం భక్తుల జేజే ధ్వనాల మధ్య ఉదయం గం:10:35 నిమిషాలకు శివపార్వతుల స్వా మి వారి కళ్యాణ మహోత్సవాన్ని మంగళ వాయిద్యాలు..మేళతాళాలు..వేద మంత్రోచ్ఛరణాల మధ్య ఉత్సవమూర్తులను మండపంలోకి తీసుకు వచ్చా రు.గోరింట్ల శ్రీనివాస్..మంజుశ్రీ దంపతులతో పాటు మరికొందరు దంపతులు సామూహికంగా కూర్చొని అత్యంత భక్తి శ్రద్ధలతో వేదపండితుల ఆధ్వర్యంలో భక్తుల శివ నామ స్మరణ మధ్య స్వామివారు..అమ్మవారి మెడలో మాంగల్య ధారణ చే శారు.కళ్యాణ వేడుకకు గ్రామస్తులు..భక్తులు పెద్ద ఎత్తున తరలి వ చ్చి స్వామి వారి కళ్యాణాన్ని వీక్షి ంచారు.మధ్యాహ్నం గం:12:50 నిమిషాల కు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పా ల్గొని స్వా మివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.సాయంత్రం గం:4:05 నిమిషాలకు మహిళా భక్తుల కోలాట కోలాహలంతో శివపార్వతుల ను పురవీధుల్లో శోభా యాత్ర ఊరేగింపు నిర్వహించారు.సాయంత్రం దీపా లంకరణతో పాటు శివుని దర్శించుకుని భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించా రు.ఈ కార్యక్రమంలో శివాలయం వ్యవస్థాపకులు గోరెంట్ల శ్రీనివాస్,షిరిడిసా యిబాబా మందిర వ్యవస్థాపకులు ఆవుల నరసయ్య,గౌరవ సలహాదారులు రాయల రామలింగం,పసుమర్తి వెంకట రాధాకృష్ణమూర్తి,శివాలయం చైర్మన్ వేముల రమేష్ బాబు,జనరల్ సెక్రెటరీలు..సెక్రెటరీలు..కోశాధికారి..ఆలయ కమిటీ సభ్యులు.బానోతు నరసింహారావు,ఖమ్మం పాటి శ్రీనివాసరావు,కొ వ్వూరి నాగేశ్వరరావు,తమ్మన మురళి కృష్ణ,అమరనేని సుశీల,గుండా వెంక టేశ్వరరావు,మానుకొండ శ్రీనివాసరావు,ముదిగొండ నాగేశ్వరరావు,అల్లాడి రామారావు,పాశం ఉమామహేశ్వరరావు,పిన్ని వెంకట నరసయ్య,నిర్వాహ ణ కమిటీ సభ్యులు,కార్యవర్గ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సాంప్రదాయాల విశిష్టత ఉగాది పండుగ.

ఏన్కూరు,మార్చి18, ప్రభాతవార్త :

సంస్కృతి..సాంప్రదాయాలకు చక్కటి తార్కాణం ఉగాది పండుగ.ఉగాది పం డుగ రాగానే పరవశించని వారు ఉండరు అంటే అతిశయోక్తి కాదు.అనాదిగా మనది వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా జీవనం కొనసాగిస్తున్న దేశం. కొత్త సంవత్సరం వచ్చేనాటికి పంట చేలాన్ని పంటలు పండి..కాళీ చేయబడి ఉంటాయి.ఉగాది పర్వదినాన రైతు కుటుంబ సభ్యులంతా తలారా స్నానం చేసి కొత్త బట్టలు ధరించి తెల్లవారకముందే సతీ..సమేతంగా రైతులు తమత మ పొలాల కు చేరుకొని..తిండి పెట్టే భూమాతకు పూజలు నిర్వహించి..నాగ లికి ఎడ్లను కట్టి ఏరువాక సాగుతారు.నాగలితో నేలను దున్ని నూతన సంవ త్సరాదిన కొత్త వ్యవసాయానికి శ్రీకారం చుడతారు.వసంత రుతువుల ఆగ మనంతో ప్రకృతి ఆహ్లాదకరంగా మారి..తొలకరి జల్లులు కురవడానికి నింగిన మేఘాలు ఆతృత పడుతుంటాయి.ఇదే సందర్భంలో కొత్త వ్యాపారాలకు శ్రీ కారం చుడతారు.తెలుగింటి ఆడపడుచులు తెలుగుదనం ఉట్టి పడేలా అం దాలు చిందేలా అలంకరించుకొని పల్లె గుండెల్లో చెమ్మ చెక్కలాడుతారు.ఉగా ది పండగ ప్రత్యేకతలను ప్రతి వీధివీధినా వాడవాడనా గ్రామాలలో గల రచ్చ బండల వద్ద..దేవాలయాలలో పంచాంగ శ్రవణం బ్రాహ్మణులచే జరిపిస్తారు. పంచాంగ శ్రవణం గావించే పురోహితులు రానున్న సంవత్సర కాలంలో వర్ష పాతం ఎన్ని కుంబాలు కురుస్తుందో.. ఆ కుటుంబం ఎవరి చేతిలో ఉంది..ఎ వరి చేతిలో ఉంటే ఎక్కువ వర్షపాతం కురుస్తుందో ప్రజలకు ఏవిధంగా లాభ దాయకరంగా ఉంటుందో చెబుతారు.మానవ సమాజం లాభ నష్టాలు కూడా అక్కడే చెబుతారు.అంతేకా కుండా అక్కడికి వచ్చిన వారి లాభనష్టాలను..జ న్మ నక్షత్రాలను చూసి రానున్న సంవత్సర కాలంలో వారికి రాశి ఫలాలు..ఫలి తాలు వివరిస్తారు.అలా చెప్పినందుకు ప్ర జలు వారి వారి స్తోమతలను బట్టి సంభావనలు సమర్పించుకుంటారు. అలాగే ఇదే కాలంలో గ్రామ దేవతల ఉ త్సవాలు కూడా ప్రజలు అత్యంత ఉత్సాహంతో జరుపు కుంటారు.అందుకే దీనిని కొత్త అమావాస్య అంటారు.ఉగాది పచ్చళ్ళు..ఉగాది పేరు చెప్పగానే ఉగాది పచ్చళ్ళు గుర్తుకు రావడం సహజం.ఊరువాడ నోరూరించే తీపి..చే దు..పులుపుల మిశ్రమమే ఉగాది పచ్చడి.అలాగే మానవ జీవితం తీపి..చే దు..పులుపుల మిశ్రమం వంటిదని ఆశాను భూతులతోటే ఉగాది పచ్చడి ఆ నందంతో తిం టారని అందుకే ప్రతి ఉగాది పండుగ నాడు తెలుగు నేల ప్రతి ఇంట ఉగాది పచ్చడిలా రుచుల పంట చవిచూస్తారు.ఇందులో కొత్త బెల్లం.. వేప పువ్వు..మామిడికాయ లు..అరటి పండ్లు..శనగపప్పు..కొబ్బరి ముక్కల మిశ్రమంతో తయారుచేసిన ఉగాది పచ్చడిని బంధుమిత్రులకు పెట్టి వారి జీ విత సుఖ కష్టాలు పంచుకోవాలని..మానవ జీవితంలో కష్టాలు..సుఖాలు..స ర్వ సాధారణం అన్న వేదాంత ధోరణిని గుర్తు చేస్తారు.ఉగాది కవి సమ్మేళనా లు..ఉగాది పండుగ అనగానే కవుల కళాలకు కవి సమ్మేళ నాలు చక్కని వేది క ఏర్పడుతుంది.ఉగాది పండుగ పద్య కవులు..వచన కవులు..ఒకరిపై ఒక రు పోటీపడి తమతమ సాహితీ పాండిత క్షేత్రములో సామాజిక సమస్యలపై



ప్రకృతి సౌందర్యం పై తమ కవిత్వాన్ని వాడి వేడిగా సాగించి పల్లెల్లో ని..పట్ట ణాల్లోని కవిత గోషలు..కవి సమ్మేళనాలు నిర్వహించి తేనెలూరే తెలుగు ద నాన్ని తమ తమ కవితల ద్వారా పాటల ద్వారా వినిపించి పండిత సామర జనవాళిని ఉర్రూత లూగింప చేస్తారు.

## పాత లింగాలలో రంజాన్ తోఫా కిట్లు పంపిణీ చేసిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామం లో మసీదు వద్ద రంజాన్ పండు గను పురస్కరించుకుని పేద ముస్లిం కు టుంబాలకు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి బుధవారం తోఫా కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ముస్లింలకు పండుగ శుభా కాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కిన్నెర సుజాత,మాజీ ఎంపీటీసీరామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి,ముస్లిం మైనార్టీ సంఘం అధ్యక్షులు సయ్యద్ ఇమామ్,మున్నీర్,ముస్లిం పెద్దలు,స్థానిక కాంగ్రెస్ నాయకులు మధ్యాహ్నపు రమేష్,చామం తుల విశ్వనాథం,గుడిమెట్ల శేఖర్ పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన 6వ వార్డు కౌన్సిలర్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలోని నిరుపేద కుటుంబానికి చెందిన నాంపల్లి కనుకమ్మ ఇస్త్రీ షాప్ కిషన్ తల్లి బుధవారం ఉదయం తెల్లవారుజామున మృతి చెందగావిషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ గౌడ్ వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలు కనకమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. దహన సంస్కారాల ఖర్చుల కోసం రూ 5000 ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో గల కేశవాపూర్ కు చెందిన పాతకాల కిషన్ మృతి చెందగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మృతుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్



చైర్మన్ ముంతాజ్ అలీ జావిద్, స్థానిక కౌన్సిలర్ పాతకాల మోనిక అనిల్, మాజీ కౌన్సిలర్ పాతకాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో మంచినీటి చేపల వ్యాధులపై అవగాహన ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

తెలంగాణ రాష్ట్రంలో మంచినీటి చేపల వ్యాధులపై రైతుల్లో అవగాహన పెంపొందించేందుకు బుధవారం జమ్మికుంటలోని ప్రకాశం కృషి విజ్ఞాన్ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మం జిల్లా పాలేరు ఫిషరీస్ రీసెర్చ్ స్టేషన్‌కు చెందిన శాస్త్రీయ బృందం రవీందర్, డా. అరుణ్ కొండూరి, నాగరాజు, దివ్య, ఎన్ఎస్పిఏడి దశ-II ప్రాజెక్టు కింద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లాకు చెందిన 28 మంది క్రియాశీల చేపల రైతులు, మత్స్యకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు ప్రకాశం కృషి విజ్ఞాన్ కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త !! అధిపతి డా. ఎన్. వెంకటేశ్వరరావు సహకారం అందించారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, శాస్త్రీయ విధానాలతో చేపల పెంపకం చేపడితే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని తెలిపారు. ప్రారంభోత్సవం అనంతరం శాస్త్రీయ బృందం ఆక్వాకల్చర్‌కు సంబంధించిన పలు కీలక అంశాలను వివరించారు. ముఖ్యంగా నీటి నాణ్యత ప్రమాణాలు, జీవభద్రతా చర్యలు, చేపలలో కనిపించే ప్రధాన వ్యాధులు వాటి నివారణ నిర్వహణ పద్ధతులపై సమగ్రంగా వివరించారు. అదనంగా, వ్యాధి నిర్ధారణలో జాగ్రత్తలు, సమయానికి చికిత్స, పోషకాహారం ప్రాముఖ్యత వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందడమే కాకుండా, చేపల ఆరోగ్య నిర్వహణ మెరుగుపడి ఉత్పాదకత పెరగడానికి సహకరిస్తుందని నిర్వాహకులు తెలిపారు. రైతులు కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను తరచుగా నిర్వహించాలని కోరారు.

